

# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి :16 సంచిక: 01 హైదరాబాద్ 2016 మే పేజీలు 40

Please visit : www.srimeherbaba.com వార్షిక సభ్యత్వం : రూ.100/-

# పాదచారుల కోసం సబ్‌వే ఏర్పాటు

దిగువ మెహెరాబాద్ నుండి బాబా సమాధికి వెళ్ళే దారిలో ఉన్న రైల్వే గేటు, తరచు వచ్చిపోయే రైళ్ళ రాకపోకలతో, బాబా ప్రేమికులకు బహు ఇబ్బందికరంగా వుందన్న సంగతి పాఠకులకు తెలుసు. ఈ విషయమై శ్రీ భావూ కల్చూరీ బాబా ట్రస్టు చైర్మన్‌గా వున్న రోజుల్నుంచి ఈ రైల్వే గేటు వద్ద ముఖ్యంగా పాదచారుల కోసం పలు ప్రత్యమ్నాయ ఏర్పాట్ల కోసం అనేక ప్రయత్నాలు జరిగాయి. కాగా, నేడు ఈ ప్రాంతంలో నడిచివెళ్ళే బాబా ప్రేమికుల సౌలభ్యం కోసం **ఒక సబ్-వే నిర్మించాలని** ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలు నేటికి ఒక కొలిక్కి వచ్చాయని, ఈ నిర్మాణం చేపట్టడానికిగాను సుమారు రూ. 60 లక్షలు రైల్వేవారికి డిపాజిట్ చేయవల్సివుంటుందని అంచనా. ఇందుకుగాను, తగిన ప్రతిపాదలను ట్రస్టువారు పూర్తి చేయడమైందని, ఈ విషయమై బాబా ప్రేమికులు ఆర్థిక స్థోమత గల వారందరూ తగిన విధంగా స్పందించాలని, సహకరించాలని కోరుతూ బాబా ట్రస్టు తరఫున శ్రీ సంజయ్. కె. థాడే ఒక ప్రకటనలో చేశారు. మరిన్ని వివరాలకు బాబా ట్రస్టును సంప్రదించగలరు.

# బొబ్బిలి సెంటర్ రజతోత్సవం

విజయనగరం జిల్లా బొబ్బిలి సెంటర్ రజతోత్సవం జూలై 30, 31 తేదీలలో ఏర్పాటు చేసినట్లు, బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా వారి ఆశీశ్శులు అందుకోవల్సిందిగా కేంద్ర అధ్యక్షులు శ్రీ పంతం శ్రీరాంమూర్తి, (94402 54168) కార్యదర్శి శ్రీ జల్లు వెంకట మెహెర్ (94403 45356) ఒక ప్రకటనలో తెలిపారు. వాలంటీర్లుగా పాల్గొనగోరువారు తమ వివరాలు త్వరలో పంపవల్సిందిగా కోరారు.

# హెల్ప్‌లైన్

ప్రతి నెలా 25లోగా మెహెర్‌బాబా పత్రిక పోస్టులో మీకు అందేలా తగిన ఏర్పాట్లు చేస్తున్నాం. ఐతే, ఏ కారణంగానో నెల చివరిదాకా కూడా పత్రిక పోస్టులో మీకు రాకుంటే హైదరాబాద్ బాబా ప్రేమికులు శ్రీ వి.ఆర్.కె.శాస్త్రి (98492 42284), శ్రీ కాగిత రామ్ (99481 28207) లను సంప్రదించగలరు. **మీ ఇ-మెయిల్ అడ్రస్ పంపితే పత్రికను నెట్‌లో పంపగలము.** మెహెర్ నామ వ్యాప్తికి మీ బంధుమిత్రులలో కనీసం ఒకరిద్దరినైనా ప్రోత్సహించి పత్రిక వార్షిక లేక జీవిత సభ్యత్వం చెల్లింపజేయండి. పత్రిక పది వేల సైన్యంతో సమానమని గమనించగలరు.

## బాబా సందేశం

బాబా కార్యక్రమాలను నేనొక్కడినే బాగా, సమర్ధవంతంగా చేయగలననుకోవద్దు. అలా అనుకుంటే అంతకన్నా గొప్ప వంచన, నటన, కపట్యం మరొకటి లేదు.

**It is the height of hypocricy to say, "I alone can do Baba's work"**

**- మెహెర్‌బాబా**


**గౌరవ సంపాదకులు**
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**040-65553218**
**malladisukku@gmail.com**

***వ్యవస్థాపకులు:***
**దశిక ప్రసాదరావు**
**040-65699611**


## లోపలి పేజీలలో...


1. సంపాదకీయం 5
2. మరాఠి సహవాస్ 6-11
3. డా॥ గోహెర్ ఇరానీ 12-15
4. తొమ్మిది నెలలలో నా మౌన విరమణ 16-17
5. మా మాటలు 18-19
6. లార్డ్ మెహెర్ 20-29
7. మా మాటలు 30
8. తొలి ఆత్మకు భగవత్సాక్షాత్కారం 31-33
9. సద్గురు - మాయ 34
10. కొత్త పుస్తకం 35
11. మా మాటలు 36
12. జీవిత సభ్యుల వివరాలు 37-38
13. ప్రార్ధనలు



**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218


### మనవి

**మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

Please visit : www.srimeherbaba.com

# గోవాలో బాబా సహవాస్

**2016 సెప్టెంబరు 14 నుండి 17 వరకు**

గోవా రాష్ట్రంలోని వాస్కోడాగామా, వరుణపురి, కర్నాటక రాష్ట్రంలోని కార్వార్‌లో బాబా ప్రేమిక సహవాస్ సెప్టెంబరు 14 నుండి 17 వరకు ఏర్పాటు చేసినట్లు డాక్టర్ నరేంద్ర ప్రసాద్ తెలిపారు. 1924 సెప్టెంబరులో, 1940 ఏప్రిల్‌లో మెహెర్‌బాబా గోవా రాష్ట్రంలో పర్యటించారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని ఈ సహవాస్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సుమారు 200 మంది ప్రేమికులు పాల్గొనేందుకు వీలుగా తగిన ఏర్పాటు చేశామని, ఇందుకుగాను ఒక్కొక్కనికి నాలుగు వేల రూపాయలు భోజన, వసతి, ప్రయాణ, ఇతర ఖర్చుల కోసం చెల్లించవల్సివుంటుందని ఆయన అన్నారు. మరిన్ని వివరాల కోసం శ్రీ సత్తయ్య, హైదరాబాద్, ఫోన్. 9247583567 సంప్రదించవల్సిందిగా కోరారు.

# వర్ని సెంటర్ వార్షికోత్సవము

నిజామాబాద్ జిల్లాలోని వర్ని గ్రామంలో అవతార్ మెహెర్‌బాబా సెంటర్ 13వ వార్షికోత్సవం సందర్భంగా మెహెర్‌బాబా ప్రేమిక సహవాస్ 12.06.2016 ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి శ్రీ వంకా నాగరాజు (94-41-610194) ఒక ప్రకటనలో తెలిపారు. బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో హాజరుకావల్సిందిగా ఆయన కోరుతున్నారు.

# ఖాజాగూడా గుహ

హైదరాబాద్ నగర శివార్లలోని ఖాజాగూడా గుహలో అవతారుడు 1951 అక్టోబరులో ఏకాంతవాసం, మనోనాశ్ కార్యక్రమాన్ని నిర్వహించారని పాఠకులకు తెలుసు. నేడు ఇక్కడ ప్రతి రెండవ శనివారం ఉ. 8.30 నుండి రెండు గంటలు సత్సంగ్ నిర్వహిస్తున్నారు. అలాగే, ప్రతి ఆదివారం ఉదయంపూట మొక్కలు నాటే కార్యక్రమంలాంటి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ దఫా మీరు హైదరాబాద్‌కి వస్తే ఖాజాగూడా తప్పక సందర్శించండి.

దూరప్రాంతీయులకు జూబ్లి సెంటర్‌లో బస ఏర్పాటు కూడా వుంది.

మరిన్ని వివరాలకు శ్రీ పి. రాజేంద్రమెహెర్‌ను (98-49-046848) సంప్రదించగలరు.

## సంపాదకీయం  పుట్టినరోజు

మెహెర్‌బాబా పత్రిక16వ ఏట అడుగిడింది. ఇంతకాలంగా పత్రిక పురోభివృద్ధికి సహకరించిన బాబా ప్రేమికులందరికీ ధన్యవాదములు, జైబాబా.

మెహెర్‌బాబా సందేశాలను మాస పత్రిక ద్వారా పలువురికి అందజేయడానికి ఇది బాబా మాకు ఇచ్చిన అవకాశంగా భావిస్తున్నాం. బాబా సందేశాలతోపాటు బాబా ప్రేమిక పరివారానికి సంబంధించిన సమస్త సమాచారాన్ని ఎప్పటికప్పుడు పాఠకులకు అందజేసే ప్రయత్నం చేస్తున్నాం. బాబా సహవాస్‌లు, సత్సంగ్‌ల ఏర్పాటు నుండి, పరివారంలో జరిగే మంచి-చెడులను సరిసమానంగా సంబంధితులందరికీ తెలియజేయడంలో మా వంతు కృషి చేస్తున్నాం. అదే సమయంలో పత్రిక నిర్వహణకు సంబంధించిన జమా-ఖర్చులు ఎప్పటికప్పుడు పత్రికలో ప్రచురించి, బాబా ప్రేమికులు అందిస్తున్న ప్రతి పైసాకు జవాబుదారీగా, పారదర్శకంగా వుండేలా లెక్క చెబుతున్నాం. కేవలం అవతారుడు అందించిన అవకాశంగా, ఆయన ఇచ్ఛకు లోబడి నూరుశాతం నిజాయితీగా, ప్రతి ప్రేమిక పాఠకుని సూచనలను పాటిస్తూ పత్రికను గత దశాబ్దంన్నరగా ఠంచనుగా ప్రతినెలా 20న మధ్యాహ్నం 12గంటలకు పోస్టలు బట్వాడాకు అందజేస్తున్నాం. ఈ విషయంలో బాబా ప్రేమికలోకం తమ అభిప్రాయాలను మాకు నిక్కచ్చిగా తెలియజేయాలని ఆహ్వానిస్తున్నాం. మీ సూచనలు మాకు శిరోధార్యమని మనవి.

మెహెర్‌బాబా స్వయంగా వెల్లడించిన అనేక సందేశాలతో కూడిన మరాఠీ సహవాస్, మెహెర్ ప్రభు శీర్షికలను ధారావాహికంగా ప్రచురిస్తున్నాం. ఈ శీర్షికలలో బాబా నేరుగా తన ప్రేమికులతో మాట్లాడారు. నేటికీ నిత్య నూతనమై, మనస్సును హత్తుకునే అనేక అంశాలు ఈ సహవాస్‌లలో బాబా వెల్లడించారు.

మెహెర్‌బాబా పత్రికను గ్రామ గ్రామాన తీసువెళ్ళాల్సిన బాధ్యత ప్రతి బాబా ప్రేమికుడు తన కర్తవ్యంగా భావించాలి. పత్రిక పది వేల సైన్యంతో సమానం అన్నారు మన పెద్దలు. పది సహవాస్‌లు ఏర్పాటు చేయలేకున్నా పది మంది పాఠకులను పత్రిక సభ్యత్వం ఇప్పించడం బాబా పని చేసినట్లేనని మా భావన. బాబా పని అంటే ఏమిటో బాబా ఇలా అన్నారు. What is Babaós work? It is to explain to people who and what Baba is. The work must be done cent percent honestly and that work is to spread My Message of Love.

బాబావారి ప్రేమ సందేశాలని తెలుగువారందరికీ అందజేద్దాం.

పత్రిక జన్మదినోత్సవ సందర్భంగా, ఒక్కొక్కరు కనీసం కొత్తగా ఒక్కరికైనా సభ్యత్వం ఇప్పించి, బాబావారి సత్య ప్రేమ సందేశ వ్యాప్తిలో పాల్గొనాలని ఆశిస్తున్నాం.

# మరాఠి సహవాస్

పంచసద్గురువులు, వారి అలవాట్ల గురిచి క్లుప్తంగా చెప్తాను,
శ్రద్ధగా ఆలకించండన్నారు బాబా. ఆధ్యాత్మికానుభూతిలో వారందరూ ఒక్కటే.
అయితే వారి వారి విధానాలు వేరుగా వున్నాయన్నారు.
ఆ ఐదుగురు సద్గురువుల అలవాట్లకు మిశ్రమంగా నా విధానం, నా అలవాట్లు వున్నాయి. అదెలాగో చెప్తాను.
ఉదాహరణకు సద్గురు సాయిబాబా గురించి ముందుగా చెప్తాను.
సాయి దేహ త్యాగం చేసినప్పుడు నా మండలి సభ్యుడైన గుస్తాద్‌జీ ఆయన సమక్షంలో, షిరిడి సాయి ఆశ్రమంలోనే వున్నాడు. ఆ రోజుల్లో షిరిడి ఇప్పట్లా లేదు.
పెద్దఎత్తున భక్తజనసందోహం లేదు. సాయిబాబా పైపుతో హుక్కా తాగుతూ ఉండేవాడు.
ఆయన ప్రక్కన వున్నవాళ్ళకు కూడా తాను త్రాగిన హుక్కాను ఇస్తుండేవాడు.
ఎవరైనా ఆయన దర్శనార్థం వెళ్ళినవారిని డబ్బు ఇమ్మని అడిగేవాడు.
అలా తీసుకున్న డబ్బుల్ని ఆ మరుక్షణంలోనే ప్రక్కనే వున్న లావుపాటి బుర్రాబాబాకు ఇచ్చేవాడు. నాగపూర్ నుండి బూటీ సాహెబ్‌లాంటి ధనికుడు వస్తే అతడిని వెయ్యి రూపాయిలు ఇవ్వమని అడిగేవాడు. బూటీ సాహెబ్ కూడా ఏమీ ఆలోచించకుండా ఆయన అడిగిన డబ్బుని సాయికి ఇచ్చేవాడు. ఆధ్యాత్మిక ప్రసంగాలు ఏమీ వుండేవి కాదు. రోజు మొత్తంలో సాయికి ఐదుసార్లు ఆరతి పట్టేవారు.
ఒకరోజున మసీదులో, మరో రోజు సమాధుల దగ్గర, ఆ మర్నాడు చిన్న పూరిపాకలో అన్నట్లు రకరకాలుగా ఎక్కడ వీలైతే అక్కడ పడుకునేవాడాయన.
ఉపాసనీ మహారాజ్ విధానం మరోలా ఉంటుంది.
సాయిబాబా హుక్కా త్రాగుతూ తన దగ్గరకు వచ్చినవాళ్ళను
డబ్బులు అడిగేవాడు కదా!. ఉపాసనీ విధానం అందుకు భిన్నంగా వుండేది.
ఆయన చిన్న దేవాలయంలో కూర్చునేవాడు.
సుమారు మూడు సంవత్సరాలపాటు ఒక పిడికెడు అన్నం కూడా తిన లేదు.
ఆయన కూర్చున్న పీఠం క్రింద తేళ్ళు, జెర్రులు వుండేవి.
ఆయన గది దుమ్ము ధూళితో నిండి వుండేది.
ఆయన సాధారణ స్థితికి వచ్చాక దగ్గర్లోని గ్రామస్థులు ఆయన దర్శనార్థం వెళ్ళేవారు.
ఆయనకి ఎవరైనా దక్షిణగా ఏదైనా ఇవ్వబోతే దూరంగా తరిమికొట్టేవాడు.
అయితే, ఆ దరిమిలా ఎవరైనా ఆయన అడక్కుండా దక్షిణగా నగదు ఇవ్వబోతే దాన్ని అంగీకరించేవాడు. ఇది నాకు తెలుసు. ఎందుకంటే ఉపాసనీ ఆశ్రమంలో

నేను చాలాకాలం వున్నాను. అలా వచ్చిన డబ్బుతో ఆయన సాకోరీలో
ఉపాసనీ నగర్‌ని, ఒక చిన్న దేవాలయంలాంటి నిర్మాణాల్ని చేపట్టాడు.
మహారాజ్ ఎక్కువగా దుమ్ము, ధూళితో నిండిన ప్రాంతంలో కూర్చునేవాడు.
కొంతకాలం పారిశుధ్య సిబ్బందికి సంబంధించిన ప్రాంతంలో వుండేవాడు.
ఉపాసనీ నగర్ నిర్మాణం పూర్తయిన తర్వాత స్థానిక హిందూ భక్తులు ఆయన దగ్గరకు
అధికంగా వచ్చేవారు. ఆ దరిమిలా కులాల వారీగా, వర్గాల వారీగా ఆ ప్రాంతంలో
వంట ఏర్పాట్లు జరిగాయి. అయితే ఉపాసనీ భక్తులందరూ సమిష్టిగా ఐక్యంగా
ఉపపానీ ఎడల భక్తితో ఉండేవారు. నేను చాలాకాలం ఉపాసనీ ఆశ్రమంలో మహారాజ్‌కి
సన్నిహితంగా ఉన్నాను. ఆ సమయంలో రాత్రింపగళ్ళు నేను ఆయనతోనే ఉన్నాను.
ఇది కొంతమంది మహారాజ్ భక్తులకు ముఖ్యంగా హిందువులైన ఆయన భక్తులకు
అయిష్టంగా వుండేది. నేను మహారాజ్‌కు సన్నిహితంగా వుండటం వారికి రుచించేది
కాదు. మహారాజ్ దగ్గర దుర్గాబాయ్ కర్మార్కర్ అనే భక్తురాలు వుండేది.
ఆమె మహారాజ్‌ను, నన్ను ఇద్దర్నీ సమంగా అభిమానించేది, ప్రేమించేది.
ఒకరోజున మహారాజ్ తన భక్త పరివారం అందరూ ఆయన చుట్టూ వున్నారు.
నేను ఆయన ప్రక్కనే వున్నాను. మహారాజ్ తన భక్తులను ఉద్దేశించి నా దగ్గర వున్న
యావత్ శక్తిని, ఆధ్యాత్మిక సంపదను మేర్వాన్‌కు ఇచ్చేశాను. దానికి సంబంధించిన
తాళంచెవి మేర్వాన్‌కు అందజేశానని స్పష్టంగా ప్రకటించాడు.
ఇంతకాలం మీరు నన్ను భక్తితో ప్రేమతో అనుసరించారు.
ఇకపై మీరు మేర్వాన్‌ను అనుసరించండి.
నా ఖజానా సంపూర్ణంగా ఖాళీ అయిందని ఉపాసనీ తన భక్తులతో అన్నారు.
నేను చెప్పేది శ్రద్ధగా ఆలకించండి.
దానివల్ల సద్గురువులు, వారి అలవాట్ల గురించి మీకు మరింతగా స్పష్టంగా అర్థమయ్యే
అవకాశం వుంది అంటూ, పంచ సద్గురువులు అందరూ,
నేనిప్పుడు చెప్తున్న మాటల్ని వింటున్నారు. వారందరూ నేడు ఈ సహవాస్‌లో
ఉన్నారు. వారు చనిపోలేదన్నారు. నేను చెప్తున్న ప్రతి మాటా వారు వింటున్నారని
బాబా అన్నారు. నేను మాట్లాడుతున్న ప్రతి మాటా ఆ ఐదుగురు నుండి వస్తున్నదే
అని అన్నారు. వారు అశరీరులుగా ఇక్కడ వున్నారని బాబా చెప్పారు.
బాబా తన ప్రసంగం కొనసాగిస్తూ ఒకరోజు రాత్రి నేను మహారాజ్‌తో కలిసి
ఆయన గదిలో వున్నాను. గదిలో చిన్న దీపం వుంది.
ఆ దీపపు వెలుగులో ఆకస్మాత్తుగా మేర్వాన్, నీవు ఈ యుగావతారుడవు, అవతారుడవు
అని ఉపాసనీ ప్రకటించారు. ఈ ప్రకటన తర్వాత సాకోరీలో వాతావరణం మారింది.
అక్కడున్న హిందూ భక్తులు కుల మత వర్గ వైషమ్యాలను లేవ దీశారు.

దుర్గాబాయి ఆశ్రమానికి దూరంగా వుండటం ప్రారంభించింది.
మహారాజ్ తరచు నాకు వ్యతిరేకంగా మాట్లాడటం ప్రారంభించాడు.
అనేక సమస్యలు తలెత్తాయి. హిందువుల ప్రాబల్యం ఎక్కువయింది.
ఉపాసనీ మహారాజ్ దేహ త్యాగానికి ముందు నన్ను కలిశారు.
మేమిద్దరం చాలాసేపు సమావేశం అయ్యాం.
అయితే అది వేరే విషయమన్నారు బాబా.
ఆ తర్వాత బాబాజాన్ గురించి చెప్తున్నాను. శ్రద్ధగా వినమన్నారు.
ఆమె గురించి క్లుప్తంగా రెండు మాటల్లో చెప్తానని బాబా ఇలా అన్నారు.
ఆమె ఈ ఆధ్యాత్మిక సమాజానికి మకుటంలేని మహారాణి అన్నారు.
ఆమె పూణే నగరంలో ఒక వేపచెట్టు నీడలో కూర్చుండేదన్నారు.
ఆమె నా రెండు కనుల నడుమ, నా భృకిటిన ముద్దాడినప్పుడు,
నేనెవరు, నేను పురాణ పురుషుడను, సనాతనుడను అనే అనుభూతి తెలియవచ్చింది.
సాయిబాబా తన భక్తుల నుండి డబ్బు అడిగేవారు.
అదే ఉపాసనీ మహారాజ్ తాను అడగకపోయినా ఎవరైనా తన భక్తులు దక్షిణగా
ఇస్తే దాన్ని అంగీకరించేవాడు. బాబాజాన్ ఈ ఇద్దరికీ భిన్నమైంది.
బాబాజాన్ ఎవరి నుండి ఏమి ఆశించేది కాదు.
అదే సమయంలో ఎవరైనా ఆమెకు దక్షిణగా డబ్బు ఇవ్వబోతే,
వారిని దూరంగా తరిమి కొట్టేది. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, పార్శీలు
ఇలా ఒకరేమి అన్ని మతాలవారు, కులాలవారు ఆమెను భక్తితో ఆరాధించేవారు.
ఇకపోతే నారాయణ మహారాజ్ గురించి తెలుసుకుందాం.
ఆయన పొట్టిగా వుండేవాడు. శిల్కు దుస్తులు ధరించేవాడు.
ఖరీదైన వజ్రాలను ఆభరణాలుగా అలంకరించుకునేవాడు.
ఆయన నేరుగా ఎవర్నీ డబ్బు అడగకపోయినా
ఇవ్వగల్గిన భక్తులకి తన డబ్బు అవసరాల గురించి అన్యాపదేశంగా తెలియజేసేవాడు.
దాంతో వారు అర్థం చేసుకొని వారి స్తోమత మేరకు మహారాజ్‌కు తన సహాయం
అందజేసేవారు. నారాయణ మహారాజ్ ఆశ్రమంలో కూడా హిందూమత
వాతావరణం అధికంగా వుండేది. సాయిబాబాకంటూ ఒక ప్రత్యేకమైన ఆశ్రమం
లేదు. బాబాజాన్ ఆశ్రమం పూణేలోని వేప చెట్టు క్రిందనే వుండేది.
ఖేడ్‌గాంలో నారాయణ మహారాజ్‌కు మంచి ఆశ్రమం వుంది.
ఇకపోతే చివరిగా తాజుద్దీన్‌బాబా గురించి తెలుసుకుందాం.
ఆయన గురించి మీలో చాలామందికి చాలా తక్కువగా తెలుసు.
ఆయన ఎవరో నాకు సంపూర్ణంగా తెలుసు.

పంచ సద్గురువులలో ఆయన మహనీయుడు, గొప్పవాడు.
ఆయన ఎవ్వరి నుండీ డబ్బు ఆశించేవాడు కాదు.
ఒకవేళ ఎవరైనా తృణమో ఫలమో ఇచ్చినా దాన్ని పట్టించుకునేవాడు కాదు.
తన చుట్టూ వున్నవారి కోసం ఆ డబ్బుని ఖర్చుచేసేవాడు.
హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, పార్శీయులు అందరూ ఆయన్ని ఆరాధించేవారు.
ఈరోజుకు కూడా ఇదే వాతావరణం తాజుద్దీన్ ఆశ్రమంలో కనబడుతుంది.
ఈ ఐదుగురి సద్గురువుల స్వరూపమే నేను. నేనుగా మీ సమక్షంలో వున్నాను.
ఇప్పటిదాకా నేను చెప్పిన ఆ ఐదుగురు సద్గురువుల లక్షణాలన్నీ నాలో ఉన్నాయి.
వారందరూ మూడు విషయాలపై ఆధారపడ్డారు.
**1) ధనం, 2) ఆశ్రమం, 3) వారి చుట్టూతా వున్న భక్తుల మతాచారాలు.**
నేను నా ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఈ మూడింటినీ సమపాళ్ళలో మేళవించి నిర్వహిస్తున్నాను. సహవాస్‌లో వున్నవారినందర్నీ బాబా ఒక్కసారి లేచి నిల్చుని తిరిగి కూర్చోమన్నారు. ఇలా ఎందుకు చెప్పారో వివరిస్తూ,
పంచసద్గురువులకు గౌరవ సూచికంగా, వినమ్రంగా అందర్నీ లేచి నిల్చోమని చెప్పాను.
అలాగే, కాస్తంత కాలు జాడించుకునే అవకాశం కలగజేద్దామని అలా చెప్పానన్నారు.
ఆ తర్వాత బాబా తన గురించి ఇలా వివరించారు.
తొలినాళ్ళలో నేను పూణే నగర శివార్లల్లో ఒక చిన్న గుడిసెలో వుండేవాడిని.
అ తర్వాత కొన్నాళ్ళకు అక్కడ్నుంచి, నలభై మంది శిష్యులతో కల్సి కాలినడకన బొంబాయికి వెళ్ళాను. ఆ 40మందిలో హిందువులు,ముస్లింలు, పార్శీయులున్నారు. నా దగ్గర డబ్బులేదు. అయితే రుస్తుం అనే ప్రేమికుడిని నాకు కొద్దిగా ధనసహాయం రుణరూపేణా చేయమని అడిగాను. అందువల్ల అతనికి కూడా లాభం చిక్కుతుందన్నాను. నేను ఎప్పుడైనా డబ్బు గురించి అడిగితే అది ఎందుకు అడుగుతున్నానో, ఏ పనిమీద అడుగుతున్నానో అన్నీ అతనికి వివరంగా చెప్పి, రుస్తుం దగ్గర డబ్బు తీసుకున్నాను.
ముంబాయిలో దాదార్ రైల్వేస్టేషన్‌కు సమీపంలోని మంజిల్–ఇ–మీమ్‌లో వుండేవాళ్ళం. సదాశివ పటేల్, బువాసాహెబ్, మాసాజీ, రుస్తుం, ఆదీ, పెండూ, సరోష్, గుస్తాద్‌జీ, విష్ణు తదితరులు ఆనాడు నాతోపాటు వున్నారు. మాసాజీ మంచి నేతితో వంటలు మాకు వండిపెట్టేవాడు. నా మండలివారు సంతోషంగా, ఆరోగ్యంగా వుండేందుకు నేను ఆ మాదిరిగా నేతి వంటకాలు వండించేవాడిని. అయితే వారికి పెట్టినదంతా పారేయకుండా సుష్టుగా తినాలన్నది నియమం వుండింది.
నేను తరచు కోపానికి లేదా సంతోషానికి గురయ్యేవాడిని.
కోపం వచ్చినప్పుడు మండలివారిని పిడిగుద్దులు గుద్దేవాడిని.

సంతోషం కలిగితే ప్రేమగా దగ్గరకు తీసుకుని ఆలింగనం ఇచ్చేవాడిని.
ఒకరోజున నా వీపుని గట్టిగా నొక్కమని చెప్పాను.
నా 40 మంది మండలివారు ఎంత గట్టిగా నా వీపు నొక్కినా
నాలో ఏమార్పు వారికి కనబడలేదు. డాక్టర్ ఘనీ, నా చిన్ననాటి మిత్రుడు
నన్ను తన హాస్యంతో సంతోపెట్టేవాడు. అతను ఒకరోజున నాతో మాట్లాడుతూ,
మధురమైన నేతి వంటకాలు లేకపోయినా ఫరవాలేదు.
కేవలం పచ్చి కూరలు, పచ్చడితో సరిపెట్టుకుంటాం.
కానీ తరచు నీకు వస్తున్న కోపతాపాలను మేం భరించలేకపోతున్నాం అని వాపోయాడు.
కాలక్రమేణా డబ్బంతా ఖర్చు చేసేశాను.
మున్షి రహీం నన్ను అమితంగా ప్రేమించేవాడు.
అతను మంజిల్-ఇ-మీమ్‌కు తరచు వచ్చేవాడు. అలా వచ్చినప్పుడు ఒకసారి తాను
కన్న కల గురించి చెప్పాడు. కానీ ఆ కల ఏదో మరచిపోయానన్నాడు.
అతను ఆ కల మర్చిపోయినా, నేనే తిరిగి చెప్తానని చెప్పి,
నాకు డబ్బు అవసరం వుందని చెప్పాను.
అతను నేనడిగినంత డబ్బుని సర్దుబాటు చేశాడు.
త్వరలోనే ఆ నగదు అంతా ఖర్చయిపోయింది.
దాంతో ముంబాయిలోని మంజిల్-ఇ-మీమ్‌ను వదిలి మెహెరాబాద్ వచ్చాం.
ఆ రోజుల్లో ఇక్కడ ఏమీ వుండేది కాదు. ఒక చెట్టు నీడన వున్నాం.
ఆ తర్వాత క్రమేణా వారూవీరూ ఇచ్చిన బహుమతులు, విరాళాలతో
కొంత ధనం సమకూరింది. దాంతో ఒక చిన్న కాలనీ ఏర్పాటయింది.
అనంతరం హజరత్ బాబాజాన్ స్కూలు, ప్రేమాశ్రమం, ఆసుపత్రి ఇత్యాదులు
ఏర్పాటు చేశాను. కుష్టువారికి స్నానాలు చేయించాను.
హరిజన బాలురకి దుస్తులు ఇచ్చాను. వారి పాయిఖానాలు శుభ్రం చేశాను.
కులము, మతము, వర్గము లేకుండా అందరూ సమానంగా మెహెరాబాద్ ఆశ్రమాన్ని
నిర్వహించాం. ఆ తర్వాత కొంతకాలానికి ధనం రావడం నిలిచిపోయింది.
దాంతో కార్యక్రమాలు నిలిపేయాల్సి వచ్చింది.
ఆ తర్వాత ఇక్కడ్నుండి దగ్గర్లోని టోకా అనే గ్రామానికి వెళ్ళి అక్కడ తిరిగి ప్రేమాశ్రమాన్ని
ప్రారంభించాం. విరాళాలు తగ్గిపోవడంతో తిరిగి ఆ ఆశ్రమాన్ని కూడా మూసివేశాను.
ఆ తర్వాత నేను బాబాజాన్ మాదిరి కాలం వెళ్ళదీశాను.
కొన్ని సంవత్సరాల తర్వాత 1931లో విదేశీ పర్యటనకు వెళ్ళాను.
అక్కడున్న నా ప్రేమికులు కొంత ఆర్థిక సహాయం చేశారు.
పాశ్చాత్యులు చాలామంది నన్ను అమితంగా ప్రేమిస్తారు.

అమెరికాలోని మెరిటిల్‌బీచ్ అనే ప్రాంతంలో
నా కోసం 500 ఎకరాల భూమిని సేకరించి
నా పేరిట కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.
ఆ మాదిరిగా డబ్బు వస్తున్నప్పుడు మెహెరాబాద్, మెహెరాజాద్, బెల్గాం తదితర
ప్రదేశాలలో నా పేరిట కొన్ని ఆశ్రమాలు, భవనాల నిర్మాణం జరిగింది.
1949లో ఒకరోజున ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశాను.
ధనికులైన నా కొద్దిమంది ప్రేమికుల్ని ఆ సమావేశానికి ఆహ్వానించాను.
నా పేరు మీద ఏ ఆస్తులు ఉండరాదని చెప్పాను.
ఆ మేరకు మెహెరాజాద్‌లో వున్న ఆస్తిని
నా మండలి సభ్యుడైన నారిమన్‌కు, మెహెరాబాద్‌లోని భవనాలను
మరిఇతర ఆస్తినంతా మెహెర్‌జీ పేరిట దస్తావేజులు మార్చివేయించాను.
అనంతరం నేను నవజీవనం ప్రారంభించాను.
నవజీవనంలో నేను నాతోవున్న మండలివారు
బిక్షం ఎత్తుకుని గడిపాము.
నేను గడిపిన నవజీవనం గురించి
మీ అందరికీ తెలిసే వుంటుంది అన్నారు.
అనాదిగా మీ అందరితో మాయ నన్ను ఆవరించి వుంది.
ఆ కారణంగానే నేను యుగయుగాన ఈ భూమిపైకి రావల్సి వచ్చింది.
ఆ కారణంగానే నేను నవజీవనంలోకి వెళ్ళి,
తిరిగి మీ అందరి కోసం వచ్చాను.
నా మీద ఆధారపడినవారు,
నా మండలి అందరూ తిరిగి నా చెంతకు వచ్చారు.
నాతోపాటు వుంటున్నారు.
డబ్బు వున్నప్పుడు దాన్ని పలువురికి పంచిపెడ్తున్నానని బాబా అన్నారు.
నేను ఉన్నతుడిలో ఉన్నతుడిని, తక్కువ వానిలో తక్కువ వాడినని,
నేను రెండింటికీ చెందినవాడినన్నారు.
ఆ తర్వాత బాబా తన మండలి సభ్యుడైన విష్ణు మాస్టార్‌ని పిలిచారు.
మెహెరాబాద్ నిర్వహణకు నెలకు ఎంత డబ్బు అవసరం అవుతోందని
విష్ణుని ప్రశ్నించారు. అందుకు జవాబుగా...
విష్ణుమాస్టర్...నెలవారీ ఖర్చుల కోసం
కనీసం పదివేల రూపాయలు అవసరమౌతోందని చెప్పాడు.

**(సశేషం)**

# 7. డాక్టర్ గోహెర్ ఆర్.ఇరానీ



'గోహెర్' అంటే 'ఆభరణం' అని అర్థం. నాలుగైదు సంవత్సరాల వయస్సు నుండి గోహెర్ బాబావారి కనుసన్నల్లో పెరిగింది. గోహెర్ 1947లో వైద్య శాస్త్రంలో యం.బి., బి.యస్., డిగ్రీ చేసింది. అనంతరం మెహెరాజాద్‌లో మెహెర్‌బాబా మండలి సభ్యురాలిగా చేరింది. మెహెర్‌బాబా శిష్యురాలిగా, బాబాకు వ్యక్తిగత డాక్టర్‌గా, సుమారు నాలుగు దశాబ్దాలు పైగా ఆమె నిరుపమానమైన సేవలందించింది. అలాగే, 1969 నుండి మెహెరాబాద్, మెహెరాజాద్‌లలో మెహెర్ ఆసుపత్రిని నెలకొల్పి ఎందరో పేదవారికి ఉచిత సేవలందించింది. 2004 జూన్, 30న డాక్టర్ గోహెర్ స్వల్ప అస్వస్థతతో బాబా నామం జపిస్తూ బాబాలో లీనమయ్యింది.

అప్పటికి ఆమె వయస్సు 87 సంవత్సరాలు. అంతక్రితం, ఒక సందర్భంలో ఆమె మెహెర్‌బాబా పరిధిలోకి వచ్చిన వైనాన్ని ఒక ఇంటర్వ్యూలో చక్కగా వివరించింది. ఇకపై ఆమె స్వగతం ఆవిడగారి మాటల్లోనే ఆలకించండి. స్పందించగలరు.

****

"నేను మెహెరాజాద్‌లో బాబా మండలితో 1947 నుండి ఉంటున్నాను. మాకు చిన్ననాటి నుండి మెహెర్‌బాబా గురించి తెలుసు. మేం క్వెత్తాలో ఉండేవాళ్ళం. ప్రస్తుతం ఈ ప్రాంతం పాకిస్థాన్‌లో వుంది. మేం క్వెత్తాలో వుండే రోజుల్లో బాబా తన మండలితో మా ఇంటికి తొలిసారిగా వచ్చారు. అప్పుడు నా వయస్సు ఏడేళ్ళు వుంటుంది. మెహెరా, నాజా, ఖుర్షీద్ తదితర స్త్రీ మండలి కూడా బాబా బృందంలో వున్నారు. మా ఇంటి పక్కనే ఒక ఇంటిని బాబా మండలి వారి కోసం అద్దెకు తీసుకున్నారు. ఆ సమయంలో మా పిల్లలందరికీ బాబా స్వయంగా అన్నం తినిపించారు. అన్నాన్ని వృధా చేయరాదని, ప్లేటులోని ప్రతి మెతుకూ తినాలనేవారు. అంతేకాదు, పిల్లలతో పిల్లవానిగా మాతో బాబా ఆడుకున్నారు. అనేక రకాల ఆటలు బాబా మాతో ఆడారు. అప్పట్లో మెహెర్‌బాబాను 'సద్గురువు'గానే పిలిచేవారు. మా స్నేహితులు బాబాకు మా నమస్కారాలు చెప్పమనేవారు. మేం వేసవి సెలవల్లో అహ్మద్‌నగర్‌కు

వచ్చేవాళ్ళం. నగర్‌లో మా మేనత్త వుండేది. ఆ ఇంట్లో, ముఖ్యంగా
సరోష్ వాళ్ళ నాన్నగారికి, మెహెర్‌బాబా పట్ల నమ్మకం లేదు.
బాబా పేరు ఉచ్చరించడానికి కూడా ఆయన ఇష్టపడేవాడు కాదు.
మా మేనత్త ఇంటి ప్రక్కనే ఉన్న గుల్మాయి, ఆదీ.కె.ఇరానీలకు మెహెర్‌బాబా
వారింటి ఇలవేల్పు. మెహెర్‌బాబా వారికెంతో ఆరాధ్యుడు.
మేమయితే, సరోష్ వాళ్ళ నాన్నగారికి తెలియకుండా, గుల్మాయి, ఆదీలతో
కలిసి మెహెర్‌బాబాను దర్శించుకుని, బాబాతో కొంతసేపు గడిపి వచ్చేవాళ్ళం.
అప్పట్నుంచే బాబా మాకు గురువు-దైవమూను.
జీవితంలో ఎలా మసులుకోవాలో బాబా మాకు అనేకమార్లు సూచించారు.

## 1931

క్వెత్తాలో మేముండే రోజుల్లో తరచు భూకంపాలు వస్తుండేవి.
కొన్నాళ్ళు మేం డేరాలు మాదిరి టెంట్‌లు వేసుకుని ఉన్నాం.
1931లో మెహెర్‌బాబా తన మండలి వారితో కలిసి క్వెత్తాకు వచ్చారు.
అప్పుడు నా వయస్సు సుమారు 15 సంవత్సరాలు.
మా చెల్లెలు పేరు కేటీ.
ఆమె వయస్సు 11 సంవత్సరాలుంటుంది.
ఆ సమయంలో బాబా మా ఇంట్లో సుమారు నెల రోజులున్నారు.
బాబా ఉదయాన్నే నాలుగు గంటలకల్లా లేచి మమ్మలందర్నీ నిద్రలేపేసే వారు.
ఒక రోజున బాబా నన్ను దగ్గరగా పిల్చి పెద్దయ్యాక ఏం చదవాలనుకుంటున్నావ్?
అన్నారు. అంతలోనే, నీవు డాక్టర్ అవుతావ్! అని ఆశీర్వదించారు.
అప్పట్నుంచీ నా మదిలో డాక్టర్‌ని కావాలనే ఆకాంక్ష ఎక్కువైంది.

## క్వెత్తా వదిలిపెట్టండి:

మీరిక క్వెత్తా వదలి అహ్మద్‌నగర్‌కు వచ్చేయండని బాబా మా నాన్నతో అన్నారు.
ఇక్కడ మీ వ్యాపారాలు వదిలించుకోండని ఆదేశించారు.
నీకు రెండింతలు లాభం వస్తుందని బాబా భరోసా ఇచ్చారు.
అయితే, మా నాన్న బాబా మాటల్ని పెడచెవిన పెట్టారు.
వాళ్ళకు తెలిసిన స్నేహితులు కూడా బాబా మాటల్ని మూఢనమ్మకమన్నారు.
ఇలా రెండేళ్ళు గడిచాయి.
ఈ కాలంలో ఎన్నోసార్లు భూప్రకంపనాలు క్వెత్తాలో వచ్చాయి.
మా వ్యాపారం బాగా దెబ్బతింది.

## క్వెత్తాను తక్షణం వదలండి:

ఇదిలా ఉండగా ఒక రోజున మా అమ్మకి ఒక కల వచ్చింది. కలలో తెల్లని సా(ద్రా ధరించి, పొడవాటి తెల్లని గడ్డంతో ఉన్న వ్యక్తొకరు “మీరు క్వెత్తా ఎప్పుడు వదిలిపెడుతున్నారు? త్వరగా బయటకొచ్చేయండి. త్వరపడండి!!
ఇంకా ఎందుకున్నారని ఆ వ్యక్తి మా అమ్మను హెచ్చరించాడు. మీరు ఈ ప్రాంతాన్ని వదిలిపెట్టాక, ఈ ప్రాంతాన్ని నాశనం చేయాలనుకుంటున్నానని ఆ వ్యక్తి తనతో అన్నాడని మా అమ్మ చెప్పింది. అప్పుడు ఇదేదో మెహెర్‌బాబా వారి హెచ్చరికగా భావించి, తమ వ్యాపారాన్ని ఉన్నది ఉన్నట్టు అమ్మి బయటపడాలని మా అమ్మ తొందరపెట్టింది. క్వెత్తాలో మా వ్యాపారం అమ్మబోతే అడవిలా మారింది.
బాబా చెప్పినప్పుడు చేసివుంటే ఎలా ఉండేదో కానీ, చాలా తక్కువ ధరకు అంతా అమ్ముకుని, అహ్మద్‌నగర్‌కు చేరుకున్నాం. ఆ రోజుల్లో మా దుకాణాలకు సుమారు లక్ష రూపాయలు రావాల్సి ఉంది. కానీ, తరచు సంభవిస్తున్న భూకంపాల వల్ల, కొన్ని వేల రూపాయలకు చెడి అమ్ముకుని, ఎంతో నష్టంతో క్వెత్తా నుంచి నగర్‌కు చేరాం.
అహ్మద్‌నగర్‌లో తిరిగి వ్యాపారం చేపట్టడానికి బాబా ఆదేశాల ప్రకారం, ఆదీ.కె.ఇరానీ వారి కుటుంబం, తగిన సహాయం అందించారు. మమ్మల్ని అహ్మద్‌నగర్‌లోని స్కూల్లో చేర్పించారు. ఆ తర్వాత్తర్వాత్త తెలిసిందేమంటే, క్వెత్తాలో అతి భయంకరమైన భూకంపం వచ్చి, నగరమంతా సర్వనాశనమైపోయిందని, ఒక్కరాత్రిలో సుమారు 50 వేల మంది చనిపోయారని తెలిసింది. బాబా మమ్మల్ని ఆ రకంగా కాపాడారని తెలుసుకున్నాం. అహ్మద్‌నగర్‌లో స్కూలు చదువు పూర్తయ్యాక నన్ను డిగ్రీ కోసం ముంబాయి పంపారు.

## ముంబాయిలో నా చదువు:

ముంబాయిలో మా బంధువుల ఇంట్లో ఉండి చదువుకున్నాను. మా తండ్రి వ్యాపారం-మా ఆర్థిక పరిస్థితి బాగా దెబ్బతింది. మా అమ్మ నాకు పెళ్ళి చేయాలని నిశ్చయించింది. బాబా మా ఇంటికి తరచు వచ్చేవారు. బాబాకి ఈ విషయం తెలిసి – గోహెర్‌ని – చదివించండి. అవసరమైన డబ్బులు నేను సమకూరుస్తానని హామీ ఇచ్చారు. ఎలాగో డిగ్రీ పూర్తయింది. డిగ్రీ పూర్తయ్యాక మెడిసిన్‌లో జాయిన్ అవ్వాలి. మెడిసిన్ చదువుకు స్వస్తిపల్కాలని అనుకుంటుండగానే, బాబానే స్వయంగా ఒక రోజున నన్ను మెహెరాబాద్‌కు పిలిపించి, మెడిసిన్‌లో చేరేలా ముంబాయిలో తగిన బస ఏర్పాట్లు కూడా చేశారు. సెలవుల్లో మెహెరాబాద్ రావాలని ఆదేశించారు. ప్రతి వారం లేఖ రాయాలన్నారు. అలా నాలుగు సంవత్సరాలు మెడిసిన్ చదువు పూర్తి చేసుకున్నాను.

సెలవు రోజుల్లో బాబా సన్నిధిలో గడుపుతుండేవాళ్ళం.
మా తల్లిదండ్రుల దగ్గర కంటే బాబా దగ్గరే ఎక్కువ కాలం గడిపేదాన్ని.
ఒక సందర్భంలో నా వివాహ విషయం బాబా ఎదుట వచ్చింది.
"ఆ అమ్మాయి వివాహ విషయం ఏమీ ఆలోచించకండి.
ఆమె డాక్టరయ్యాక, నా దగ్గరకు రావాల్సి ఉందని" బాబా స్పష్టంగా చెప్పారు.
1944లో యం.బి, బి.యస్., పూర్తయ్యాక,
నేను అహ్మద్‌నగర్‌లో ఉంటున్న మా తల్లిదండ్రుల ఇంటికెళ్ళాను.
అప్పుడు బాబా విదేశీ పర్యటనలో ఉన్నారు.
బాబా తిరిగి వచ్చాక ఆయన్ని కలిసి,
నా చదువు పూర్తయింది, తిరిగి వచ్చేశానని చెప్పాను.
దాంతో "నాకు చాలా సంతోషంగా ఉంది- ఇకపై నీవు మెహెరాబాద్‌లో
నా మండలిలో ఉండిపొమ్మనమని, ఈ విషయాన్ని మా తల్లిదండ్రులకు
తెలియజేయమన్నారు. ఈ విషయమై మా అమ్మ చాలా రాద్ధాంతం చేసింది.
నాతో గొడవ పడింది. శాశ్వతంగా బాబా దగ్గర ఎందుకని ప్రశ్నించింది.
ఇష్టమైనప్పుడు వెళ్ళివస్తూవుండమని హితవు చెప్పింది.
దాంతో బాబా, నేను చెప్పినప్పుడు రమ్మనమని, అప్పటిదాకా నీవు సిద్ధంగా ఉండమని
ఆదేశించారు. ఆ తర్వాత కొన్నాళ్ళు డాక్టర్‌గా పనిచేశాను.
1947లో మెహెర్‌బాబా మహారాష్ట్రలోని పూణేకు సమీపంలోని సతారాలో
ఉన్నప్పుడు తన వద్ద శాశ్వతంగా ఉండేలా రమ్మనమని నాకు పిలుపు ఇచ్చారు.
ఆ సమయంలో నోరినా, ఎలిజబెత్‌లు అమెరికా నుంచి సతారాకు వచ్చారు.
నోరినా ఛాతీ నొప్పితో బాధపడుతోంది. నన్ను వారి ఆరోగ్యం చూసుకోమన్నారు.
ఆ తర్వాత దగ్గర్లోని మిషనరీ ఆసుపత్రిలో స్వచ్ఛందంగా జీతం తీసుకోకుండా
పనిచేయమన్నారు. మురికివాడల్లో ఉంటున్న కుష్ఠువ్యాధిగ్రస్థుల ఆరోగ్యం జాగ్రత్తగా
చూడమని బాబా ఆదేశించారు.
ఆ దరిమిలా బాబాతోపాటు నవజీవనంలో పాల్గొనే భాగ్యం నాకు లభించింది.
అలాగ, మెహెర్‌బాబాతో అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నాను.
అంతేకాదు 1947 నుంచి మెహెర్‌బాబా ఆరోగ్యాన్ని అత్యంత శ్రద్ధాభక్తితో పరిశీలించే
అవకాశం నాకు లభించింది.
మెహెర్‌బాబాకు 1952లో అమెరికాలో కారు ప్రమాదం జరిగినప్పుడు,
ఆ దరిమిలా కూడా ఎన్నోమార్లు అత్యంత శ్రద్ధతో అవతారునికి వైద్య పరీక్షలు జరిపే
అదృష్టం నాకు లభించిందని", తన గురించి గోహెర్ ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

***

# తొమ్మిది నెలలలో నా మౌన విరమణ

## (హరి మెహెర్, విశాఖ)

ఇది పూణేలోని గురుప్రసాద్‌లో జరిగిన సంఘటన. 1968 నాటి విషయం.
డా॥ గోహెర్ మెహెర్‌బాబాకు వ్యక్తిగత వైద్యురాలు. అయితే బాబాకు మెరుగైన వైద్యం చేయించాలని రక్త పరీక్షలు, ఎక్స్‌రే తదితర పరీక్షలు చేయించి స్పెషలిస్ట్‌కు చూపించాలని ఉండేది. తాను యం.బి.బి.యస్. చేసినా మెహెరాజాద్‌లోనే ఎక్కువగా వుండటం వల్ల, వైద్య శాస్త్రంలోని నూతన పోకడలను ఆకలింపు చేసుకోలేక పోతున్నానని ఆమె బాధపడేది.
ఈ నేపథ్యంలో, 1968లో వేసవి విడిదిగా పూణే గురుప్రసాద్‌లో బాబా విడిది చేసినప్పుడు బాబా అనుమతి తీసుకుని, పూణేలోని ప్రముఖ వైద్యునిగా ప్రఖ్యాతి చెందిన స్పెషలిస్ట్ డాక్టర్ గ్రాంట్‌ను బాబాకు వైద్యపరీక్షలు నిర్వహించేందుకు పిలిపించారు.
అలావచ్చిన డాక్టర్ గ్రాంట్‌ను మండలి సభ్యుడు ఏరుచ్ సాదరంగా గురుప్రసాద్‌కు ఆహ్వానించారు. ఆయన్ని బాబా ఎదుటకు తీసుకెళ్ళారు. డాక్టర్ గ్రాంట్ సన్నగా పీలగా, అలసిన ముఖ కవళికలతో వున్నాడు.
ఆయన బాబా ప్రక్కన కూర్చోగానే బాబా ఆయన ఆరోగ్యం ఎలా వుందని కుశల ప్రశ్నలు అడిగారు. నీవు గురుప్రసాద్‌కు వచ్చినందుకు చాలా సంతోషంగా వుందన్నారు. నీ పని ఒత్తిడి ఎలా వుంది, వేళకు భోజనం చేస్తున్నావా?
తగిన విశ్రాంతి తీసుకుంటున్నావా? వేళకు తినకపోతే ఆరోగ్యం పాడవుతుందని డాక్టర్ గ్రాంట్‌కు బాబా సూచించారు.
డాక్టర్ గ్రాంట్ కూడా.. అవును బాబా, క్షణం తీరిక వుండటం లేదు.
వేళకు తినడం కుదరదు, తగినంత విశ్రాంతి చిక్కడంలేదని జవాబిచ్చాడు.
ప్రక్కనే వున్న మండలివారు బాబాను చూస్తూ వైద్యుడెవరు?
రోగి ఎవరు అన్నట్లు ప్రశ్నించుకున్నారు.
ఇలా సంభాషణ కొనసాగుతుంటే చూస్తూ మిన్నకుండటం డాక్టర్ గోహెర్ వంతయ్యింది.
అనంతరం డాక్టర్ గ్రాంట్ బాబా దగ్గర శెలవు తీసుకుని తిరిగి వెళుతుంటే బాబా ఆయనకు ఓ చక్కని సందేశం ఇచ్చారు. అదేమంటే ....
**మరో 9 నెలలలో నేను నా మౌన విరమణ చేయనున్నానని ప్రకటించారు.**
ఆ తర్వాత బాబా దగ్గర శెలవు తీసుకుని తిరిగి వెళ్తూ డాక్టర్ గోహెర్‌తో "బాబా మంచి ఆరోగ్యంతోనే వున్నారు, దిగులు లేదు" అని డాక్టర్ గ్రాంట్ చెప్పాడు.

ఇంతలో బాబా డాక్టర్ గోహెర్‌ని పిలిచి త్వరగా వెళ్ళి డాక్టర్ గ్రాంట్‌కి ఓ మాట చెప్పు అని, **నేను మరో 9 నెలలలో మౌనం విరమించనున్నానని పరుగున వెళ్ళి చెప్పమన్నారు.** అదేలా.. బాబా, ఎలా.., అని సందేహిస్తుంటే, ముందు నీవు వెళ్ళి నేను చెప్పింది చెప్పినట్లు డాక్టర్ గ్రాంట్‌తో చెప్పమన్నారు. కారు ఎక్కి ముందుకు వెళ్ళబోతున్న డాక్టర్ గ్రాంట్‌ని ఆపి, బాబా చెప్పిన రెండు మాటల సందేశాన్ని ఉన్నది ఉన్నట్లు ఆయనకి చెప్పింది.

డాక్టర్ గ్రాంట్, గోహెర్ కేసి చూస్తూ అవును !! బాబా నాతో కూడా చెప్పారని చెప్పి, కారులో ముందుకు కదిలాడు. తిరిగి, డాక్టర్ గోహెర్ బాబా గదిలో బాబా ఎదుట నిలబడితే, బాబా ఏమీ ఎరుగనట్లు మౌనంగా వున్నారు.

డాక్టర్ గ్రాంట్‌తో చెప్పినట్లు సరిగ్గా తొమ్మిది నెలల తర్వాత బాబా భౌతిక దేహాన్ని త్యజించారు. అంటే మౌన విరమణ జరిగిందా? ఏమో, ఏమేమో!! !!!

**(గ్లో-ఆంగ్ల పత్రిక, మే 2014 సంచిక ఆధారంగా)**

# అవతారుని ఆస్థానంలో వైద్యులు

బాబా మండలిలో అలోపతి, హోమియోపతి, ఆయుర్వేదం, కీరో ప్రాక్టీస్ వైద్యులున్నారు. డాక్టర్ గోహెర్ ఇరానీ 1944లోనే యం.బి.,బి.యస్., పూర్తిచేసుకుని అనంతరం మూడేళ్ళ తర్వాత మెహెరాజాద్‌లో బాబావారి మండలి సభ్యురాలిగా చేరింది. బాబావారి వ్యక్తిగత వైద్యురాలిగా ఆమె విశిష్ట సేవలు అందించింది. బాబాకు మధుమేహం, మూత్రపిండాల సమస్యలతోపాటు కండరాల సమస్య కూడా వుండేది. 1969 తర్వాత మెహెరాజాద్, మెహెరాబాద్‌లలో ఆసుపత్రులను డాక్టర్ గోహెర్ నెలకొల్పింది. డాక్టర్ మురళీకాలే, డాక్టర్ పాద్రీలు 1930 నుండి హోమియోపతి డిస్పెన్సరీలను మెహెరాబాద్‌లో నిర్వహించారు. మురళీ కాలే బాబాతోపాటు నవజీవనంలో కూడా పాల్గొన్నారు. డాక్టర్ ఘనీ మున్సిఫ్ మెహెర్‌బాబాకు చిన్ననాటి స్నేహితుడే కాదు, హోమియోపతి డాక్టర్‌గా 1920 నుండి ముంబాయిలో ప్రాక్టీస్ చేశాడు.

అలాగే బాబా మండలిలోని మరో సభ్యుడు బైదుల్ కూడా హోమియో ప్రాక్టీసు చేశాడు. సీతారాం దేశ్‌ముఖ్ ఈయన్ని **భగన్** అని పిలుస్తారు. **భగన్** తొలితరంకు చెందిన బాబా మండలి సభ్యుడు. ఈయన ఆయుర్వేద వైద్యాన్ని చేసేవాడు. అలాగే పాద్రీ ఈయన కూడా హోమియో డాక్టర్‌గా ప్రసిద్ధి. మెహెరాబాద్‌లో మండలి హాలులో వుండి 1970 నుండి ఆయన జీవిత చరమాంకం వరకూ అంటే 1982 ఆరంగాం గ్రామస్థులకు హోమియో వైద్యం అందజేశాడు.

# విశాఖపట్నం

ఏప్రిల్ 16న శ్రీ ఎస్.ఎస్. రామారావు గారి సహకారంతో అక్కయ్యపాలెం ప్రాంతంలో నగర సంకీర్తన నిర్వహించడమైంది. ఉగాది పండుగ రోజున శ్రీ కె.వి. రత్నం గారి ఇంట్లో సత్సంగ్ నిర్వహించగా, కుమారి మాధవీలత బాబా సత్యప్రేమ సందేశాలపై ప్రసంగించారు. శ్రీరామనవమి రోజున అక్కయ్యపాలెంలోని శ్రీరామమూర్తి గారి గృహమందు సత్సంగ్ నిర్వహించడమైంది. ఈ కార్యక్రమంలో శ్రీమతి ఉదయకుమారి (పార్వతీపురం) అవతార విశిష్టత గురించి తెలియజేశారు. అనంతరం జరిగిన గోష్ఠి కార్యక్రమంలో మరణానంతర జీవితంపై చర్చ జరిగింది. కేంద్రంలో జరిగిన జనరల్‌బాడీ మీటింగ్‌లో 2015-2016లో జరిగిన కార్యక్రమాల సమీక్షతోపాటు ఉపాధ్యక్షులుగా శ్రీ వై. నీలాచలం, ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా శ్రీమతి సి.హెచ్.విజయ ఎన్నికయ్యారని విశాఖ సెంటర్ కార్యదర్శి శ్రీ టి. ఏ. నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# శ్రీ తోట కొమరయ్య గారి కుమారుడి వివాహం

శ్రీ తోట కొమరయ్య , శ్రీమతి శంకరమ్మ గార్ల ఏకైక కుమారుడు రాజేష్ వివాహం శ్రీ జగన్ మోహన్, శ్రీమతి నిర్మల గార్ల జ్యేష్ఠ పుత్రికతో 17.04.2016న శ్రీనివాస కళ్యాణ మండపం, హయత్‌నగర్‌లో జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.

# కామారెడ్డి సెంటర్ 23వ వార్షికోత్సవం

కామారెడ్డి మెహెర్‌బాబా సెంటర్ 23వ వార్షికోత్సవం మే 16 ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బాబా ప్రేమికులు వర్ని, సిరిసిల్ల, సిద్దిపేట, కంకల్, గర్గుల్ తదితర ప్రాంతాల నుండి విచ్చేశారు.

# డాక్టర్ విజయసారథి మెహెర్ హౌస్

డాక్టర్ విజయసారథి, తాడేపల్లిగూడెం - మెహెర్ హౌస్‌ని నిర్మించుకుని మే 25న గృహప్రవేశం బాబా నామ స్మరణతో చేసినట్లు తెలిపారు. అనంతరం బాబా ప్రేమికులు అవతారుని ఏకనామం ఉ. 5 నుండి మధ్యాహ్నం 12 వరకు నిర్వహించారని తెలిపారు. సనాతన సాంప్రదాయ ఆచారాల ప్రకారం కాకుండా అవతారుని నామస్మరణతో నూతన గృహ ప్రవేశం జరిపారని, స్థానిక ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఆయన అన్నారు.

# ఖమ్మం సెంటర్ 53వ వార్షికోత్సవం




అవతార్ మెహెర్‌బాబా ఖమ్మం సెంటర్ 53వ వార్షికోత్సవం మే 14,15 తేదీలలో ఘనంగా జరిగింది. బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో దూరప్రాంతాల నుండి హాజరయ్యారు. అహ్మద్‌నగర్, మెహెరాబాద్‌ల నుండి శ్రీ మెహెర్‌నాథ్ కల్చూరీ తదితరులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఖమ్మం నగర నడిబొడ్డున వున్న స్వర్ణ భారతి కళ్యాణ మండపంలో ప్రేమిక సహవాస్ నిర్వహించారు. నాగార్జున విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ బి. కేశవరావు అవతారుని దైవీ ప్రణాళికపై అనర్గళంగా ప్రసంగించారు. అహ్మద్‌నగర్ బాబా సెంటర్ నుండి విచ్చేసిన ప్రేమిక బృందం, పండుగ రమణ బృందం, తదితరులు మధురమైన భజన గీతాలను ఆలాపించారు. అంతక్రితం శ్రీ మెహెర్‌నాథ్ కల్చూరీ అవతారుని సందేశాలను చక్కని కథల రూపంలో వివరించారు. బాబావారిచ్చిన ఆదేశాలను పాటించడం ప్రధానమని అనేక ఉదాహరణలతో వివరించారు. మెహెర్‌నాథ్ కల్చూరీ ప్రసంగం ఆహుతులను ఆకట్టుకునేదిగా వుంది. సహవాస్ తొలిరోజున స్థానిక పత్రికా విలేఖరులతో మెహెర్‌నాథ్ ఇష్టాగోష్ఠిలో మాట్లాడారు. యావత్తు దేశంలో మెహెర్‌బాబా ప్రేమికులు 10 లక్షల వరకూ వున్నారని, అమెరికాలో 125 బాబా సెంటర్లు వున్నాయని తెలిపారు. రష్యా, చైనా. జపాన్, ఇరాన్, ఇరాక్ తదితర దేశాల నుండి బాబా ప్రేమికులు మెహెరాబాద్ విచ్చేస్తున్నారని అన్నారు. రెండ్రోజుల సహవాస్ ఆద్యంతం ఉత్సాహవంతంగా, చక్కని సమయపాలనతో నిర్వహించిన ఖమ్మం సెంటర్ అధ్యక్షులు శ్రీ రామచంద్రయ్య, కేంద్ర కార్యదర్శి, మరి ఇతర సభ్యులు అభినందనీయులు. ధన్యులు.



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

**ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - *తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ***

**(గత సంచిక తరువాయి)**

ఫిలిప్ దొర గారు పలాయనం చిత్తగించాక, బాబావారు మెహెరాబాద్‌కి బయలుదేరారు.
అక్కడ బాబావారివి, మండలివారి సామాన్లు చాలా వున్నాయి.
అవి తీసుకువద్దామన్నారు. డిసెంబరు 20న మెహెరాబాద్‌లో అడుగుపెట్టారు.
చాలారోజులయింది ప్రభువు ఇక్కడికి వచ్చి. వెంట మండలివారూ వచ్చారు.
మెహెరీశుని రాక గురించి తెలిసిన ప్రేమికులు, సాధకులు, అక్బర్ ప్రెస్ దగ్గర గుమ్మిగూడారు. ప్రభువు ఎప్పటిలాగా ఇక్కడికి వస్తారేమో,
వస్తే దర్శన భాగ్యం దొరుకుతుందేమో? ఇదే వారి ఆశ.
మీ ఆశ పేరాశ కాదు అని ప్రభువు చెప్పకనే చెప్పారు.
సాధువుల నివాసమైన అక్బర్ ప్రెస్‌కి వెళ్ళాడు. అక్కడ చేరిన భక్తుల కోరిక తీర్చాడు.
మెహెరాబాద్‌లో రెండు రోజులున్నాక, సామాన్లు తీసుకొని అందరూ నాసిక్‌కి వాపసు వచ్చారు. సామాన్లు చెల్లాచెదురుగా పడేయకుండా పొందికగా సర్దారు.
కొత్త పరుపు చుట్టని బాబావారు విడిగా పెట్టారు. ఇది అఘా ఆలీ కోసం అన్నారు.
అంటే బాబావారు ఆ చిన్నారి గోపికని మరచి పోలేదన్నమాట.
వాడు ఏదో ఒక రోజుకు వస్తాడనటానికి ఈ పరుపుచుట్ట సంకేతం కావచ్చు.
కానీ ఆ వేళ మాత్రం ఆఘూ పేరు చెప్పి, రావ్‌సాహెబ్‌కి అక్షింతలు బాగానే పడ్డాయి.
నీ వల్లే అఘా వెళ్ళిపోయాడన్నారు.
అసలు వాడిని పారిపోయేలా చేసింది నువ్వే అన్నారు.
నీకు అఘా అంటే ఈర్ష్య.
వాడు నాతో ఉండటం నీకు ఇష్టం లేదు.
వాడు పోతే బాగుండును అని మొక్కుకొన్నావన్నారు.
అందుకనే ఎప్పుడూ ఆ కుర్రాడితో పేచీ పెట్టుకొనేవాడివి.
దెబ్బలాటకి దిగేవాడివి. ఇప్పుడు వాడు వెళ్ళిపోయాడుగా!
నీకు సంతోషంగా వుంది కదూ అన్నారు. నీవొక అడవి మనిషివి.
అడ్డగాడిదవి. ఆఘూ పోతే బాగుండననుకున్నావు కానీ నా పని గురించి పట్టలేదు.

అఘా ఆలీ లేకపోవడం వల్ల నా పని ఎంత దెబ్బతిన్నదో ఊహించగలవా?
అబ్బే! అది నీవల్ల ఏమవుతుంది?" – బాబావారు ఎవరిపైనా ఇంత ఘాటుగా మాట్లాడిన
సందర్భం ఈ మధ్య లేదు.
ఎప్పుడో మంజిల్–ఈ–మీమ్ రోజుల్లో ప్రభువుకి అడపాదడపా కోపం వచ్చేది.
ఆ కోపానికి ఎదురుగా ఉన్నవాళ్ళు బలి అయిన వైనమూ వుంది.
కానీ ఈవేళ రావ్‌సాహెబ్‌కి పడినన్ని అక్షింతలు
ఎవరికీ దొరక లేదు ఈ మధ్య కాలంలో.
ప్రభువుకి కోపం వచ్చిందని రావ్ సాహెబ్‌కి తెలుసు.
ఆ కోపం తన వల్లనేననీ అర్థమయింది. కిక్కురుమనలేదు.
వంచిన తల ఎత్త లేదు. ఈ రూపేణా నా పాపాలని హరిస్తున్నారని సంబరపడ్డాడు.
కాసేపటికి గాలివాన వెలసింది. వాతావరణం తేలికపడింది.
నాకు నచ్చిన బాలుడి కోసం నేనే వెదుకుతానన్నారు బాబా.
అందుకు ముహూర్తం డిసెంబరు 26 అన్నారు.
ఆ వేళ బాబావారు నాసిక్ నగరం అంతా గాలించారు.
చిన్న పెద్ద స్కూళ్ళకి వెళ్ళారు. టీచర్లని కలిశారు.
శివారు గ్రామాలకి కూడా వెళ్ళారు.
కానీ బాబావారికి అఘా వంటి కుర్రాడు కనబడ లేదు.
కాశ్మీర్ యాత్రలో కనిపించిన కుర్రాడు గుర్తుకు వచ్చాడు.
హర్వాన్‌లో బాబావారుంటున్నప్పుడు, వాడు ప్రభువుని దర్శించాడు.
'నీకేమి కావాలి కోరుకో' అని ప్రేమమూర్తి అడిగితే,
నాకు దైవభక్తి అనుగ్రహించమని కోరాడు.
పిల్లాడివైనా చక్కటి వరం కోరావు నాయనా అంటూ ప్రభువు భుజం తట్టారు.
నీ కోరిక తీరుస్తాను. బెంగపెట్టకోకు అని అభయం పలికారు.
ఆ కుర్రాడి పేరు పండిట్ మహమ్మద్ దుకాన్‌దార్.
ఆగస్టు నెలలో ప్రభు దర్శనం లభించింది వాడికి.
ఇప్పుడు ఇంచుమించుగా అయిదు నెలల తర్వాత భక్తవత్సలుడు ఆ చిన్నారిని
గుర్తుచేసుకొన్నాడు. పండిట్ వస్తే, నా దైవీ కార్యక్రమం సఫలమవుతుంది అన్నారు.
వాడు రాకపోతే, తామే కాశ్మీర్ వెళ్ళాల్సి వుంటుందన్నారు.
అంటే బాబావారి పనికి పండిట్ చాలా అవసరమన్నమాట!
ఈ మాటనే బాబావారూ అన్నారు. అఘా ఆలీ పరిష్యా నుంచి రావాలంటే,
ఈ కుర్రాడు అవసరమన్నమాట. అఘాఆలీ రాకకి పండిట్‌కీ సంబంధం వుంది.
ఈ లింక్‌ని నేను గట్టిగా పట్టుకొంటే అఘా వాపసు రాగలుగుతాడు అని బాబావారు

వివరించారు. డిసెంబరు 24న సోహ్రాబ్ కె. వరియావా ప్రభు దర్శనానికి వచ్చాడు.
ఆధ్యాత్మిక మార్గం గురించి బాబావారు అతనికి వివరించారు.
భూమికల్లో వివిధ స్థాయిల గురించి కూడా చెప్పారు.
అంతా విన్నాక వరియావా ఓ ప్రశ్న వేశాడు.
అది ఓ చొప్పదంటు ప్రశ్న అని కొందరికి అనిపిస్తే,
ఇంకొందరు, భలే ప్రశ్న అడిగాడు అనుకొన్నారు.
ఇంతకీ అతని ప్రశ్న, నీవంటి వారు ఎక్కడ, ఏ భూమికలో వుంటారు బాబా అన్నాడు.
ఆధ్యాత్మిక జగత్తులో మీ ఇల్లు ఎక్కడ బాబా అని ప్రశ్నించాడు.
బాబావారికి కోపం రాలేదు సరికదా అపరిమితానందం కల్గింది.
మరింత ప్రసన్నులయ్యారు. “నా ఇల్లు చూశావా” అని ఎదురు ప్రశ్నవేశారు.
బాబావారిలా అడుగుతారని ఊహించని వరియావా బిత్తర చూపులు చూశాడు.
నా ఇల్లు చూడగలవారెవ్వరు. ఆ అదృష్టవంతులు ఎవ్వరు అని బాబావారు అంటుంటే,
ప్రభువు నన్నీవాళ ఆటపట్టిస్తున్నారని భయపడ్డాడు.
అయితే ప్రేమమూర్తి అతని భయాన్ని దూరం చేశారు.
తమ ఆధ్యాత్మిక నివాసం ప్రత్యేకతని తెలియజేశారు.
అక్కడ ఆ ప్రాంతంలో వీచే గాలి విలక్షణమైనదన్నారు.
ఆ గాలి ఒక్కటే చాలు, పిచ్చివాడిని చేయటానికి అన్నారు.
ఆ మత్తులో బట్టలు చింపేసుకొంటావు.
ఆ పీలికల్ని దూరంగా విసిరేస్తావు, వెర్రికూతలు కూస్తూ గెంతులు వేస్తావు.
శుద్ధ పిచ్చివాడివి అవుతావు. ఇదంతా నా నివాసమున్న ప్రాంతంలో వీచే గాలి వల్లనే
సుమా అన్నారు. ఈ పిచ్చెత్తించే ప్రాంతానికి తమ ఇల్లు దగ్గర కాదన్నారు.
చాలా దూరం అక్కడికి అన్నారు.
ఇంత వివరణ ఇస్తున్న ప్రభువు తమ ఆవాసం ఎక్కడుందో చెప్తారని అటు వరియావా,
ఇటు మండలివారు ఎదురుచూశారు. కానీ వాళ్ళ ఆశ పేరాశ అయింది.
ఆ సృష్టి రహస్యం రహస్యంగానే మిగిలింది.
జవహర్ రాజ్యాన్ని సందర్శించమని ఆహ్వానం వచ్చింది.
ఇప్పటి మహరాష్ట్రలో వుందీ సంస్థానం.
జవహర్ కంటే కూడా చిన్న రాష్ట్రాలుగా
భారతదేశం పునర్వ్యవస్థీకరించబడుతుందని బాబా వారొకసారి శెలవిచ్చారు.
ఈ మాట తెలంగాణా ఆవిర్భావంతో నిజమయిందనుకోవాలి.
జవహర్ దివాన్ గుణి గారు పంపారు ఆహ్వానాన్ని.
బాబావారు సరేనన్నారు. డిసెంబరు 28న కారు ఎక్కారు.

ఈ రథ ఛోదకుడు రుస్తుం గారు, పురుష మండలివారు కొంతమంది బాబావారి వెంట బయలుదేరారు. జవహర్‌కి వెళ్ళే దారి దట్టమైన అడవి.
అంతా కొండ ప్రదేశం. కొండ దారిన కారు నడపడం కష్టం.
ఎక్కువ వేగంగా పోవడానికి కుదరదు. అడవి దారిన దొంగల భయం అప్పట్లో ఎక్కువే.
ఒకచోట బందిపోటుల ముఠా కారుని ఆపబోయింది.
వాళ్ళని అల్లంత దూరం నుంచే చూసిన రుస్తుం కారు వేగం పెంచాడు.
జవహర్ చేరేవరకూ కారుని ఎక్కడా ఆపలేదు.
జవహర్ సంస్థానంలో అడుగుపెట్టగానే గుణే గారు ఎదురు వచ్చారు.
బాబాకు భక్తితో నమస్కరించారు. సాదరంగా తమ ఇంటికి తీసుకు వెళ్ళారు.
అతిథి మర్యాదలు ఘనంగా చేశారు.
మా నివాసం పావనమయింది అని అంజలి ఘటించారు.
బాబావారు అందరికీ తమ ఆశీస్సులు ఇచ్చారు.
మర్నాడు ఉదయాన్నే నాసిక్‌కి బాబావారు బయలుదేరారు.
రహాకు అన్న ఊరు దగ్గర పడుతుంటే ఓ పన్నెండేళ్ళ పిల్ల రోడ్డుకి అడ్డంగా వెడుతూ కనిపించింది. నీళ్ళ కుండ నెత్తిన పెట్టుకొంది.
అంటే ఎక్కడి నుంచో నీళ్ళు పట్టుకువెళుతోందన్నమాట.
ఆ అమ్మాయిని చూస్తూనే రుస్తుం హారన్ మ్రోగించాడు.
హారన్ వింటూనే ఆ పిల్ల తత్తర పడింది. అటూ ఇటూ పరుగెట్టింది.
ఆ అమ్మాయిని తప్పించాలని రుస్తుం శతథా ప్రయత్నించాడు కానీ,
ఆమె కారుని గుద్దుకోవడం, నీళ్ళ కుండ క్రిందపడటం, రుస్తుం సడన్ బ్రేక్ వేయటం అంతా ఏదో కలలో లాగా ఒక్కసారే జరిగాయి. రుస్తుంకి వణుకు పుట్టింది.
భయం భయంగా కారు దిగాడు. క్రింద పడిన పిల్లని లేవదీశాడు.
గమ్మత్తు ఆ పిల్లకి దెబ్బలు తగల్లేదు. ఎక్కడా చర్మం గీసుకు పోలేదు కూడా.
ఇది నా ప్రభువు చలవే అని రుస్తుం మురిసి పోయాడు.
"బాబా, నన్ను గట్టెక్కించావు ఈవాళ. పెద్ద ప్రమాదం తప్పించావు"
అంటూ ప్రభు నామ సంకీర్తన చేశాడు.
పరాత్పరుని పాదాలపై పడి కన్నీటి అభిషేకం చేశాడు.
"నన్ను కాపాడావు బాబా! ఆ పిల్ల కూడా నీ దయవల్లనే బ్రతికింది.
కారుకి గుద్దుకోవటమేమిటి. క్రింద పడ్డా దెబ్బలు తగలకపోవటమేమిటి?
ఆ పిల్ల బ్రతుకుతుందనుకోలేదు. కానీ ఆ గండం నువ్వే తప్పించావు బాబా.
ఇది నీ లీల తప్ప ఇంకేమీ కాదు" అని రుస్తుం అంటుంటే
పరబ్రహ్మ పరమాత్మ చిదానందమూర్తిగా దర్శనమిచ్చారు.

ప్రభువు ఆ పిల్లని తమ దగ్గరకు రమ్మన్నారు.
బాబావారెవరో తెలియదు ఆ అమ్మాయికి.
భయపడుతూ వచ్చింది.
నీకెందుకు తల్లీ నా దగ్గర భయం అని చెప్తున్న బాబావారు
ఆ చిన్నారిని దగ్గరకి తీసుకొని
తమ అక్కున చేర్చుకొన్నారు.
ఎప్పుడు, ఎవరికి ఎక్కడ అదృష్టం వరిస్తుందో తెలియదు.
రుస్తుం పేరు చెప్పి ఆ చిన్నారి జన్మ ధన్యమయింది.
బహుశా ఇది కూడా ఆ పాప పూర్వజన్మ సుకృతం కావచ్చు.
బాబావారు ఆమెని కారు ఎక్కించుకొని, వాళ్ళ ఇంటికి వెళ్ళారు.
అదొక పేద కుటుంబం.
బాబావారిని కూర్చోపెట్టడానికి ఓ కుర్చీ కానీ మంచం కానీ లేదు.
బాబావారెవరో వాళ్ళకి తెలీదు.
ఎవరో పెద్దాయన అనుకొన్నారు.
కూర్చోవటానికి కుర్చీ కూడా లేదని నొచ్చుకొన్నారు.
బాబావారిది పట్టించుకో లేదు సరికదా, క్రింద, నేలపై చతికలపడ్డారు.
క్రింద పడ్డప్పుడు పాపాయి బట్టలు చిరిగి పోయాయి.
కొత్త బట్టలు కొనిపెట్టండి, అంటూ డబ్బు ఇప్పించారు.
క్రొత్త కుండ ఖరీదు ఇప్పించారు. అలా ఆ పేద కుటుంబాన్ని ఆదుకొని,
వాళ్ళ పాకని పావనం చేసి, బాబావారు నాసిక్‌కి తిరిగి వచ్చారు.
బాబావారెవరో తెలిసివుంటే ఆ పేద కుటుంబం ఆనందం మరో రకంగా వుండేది.
కానీ ఎందువల్లనో బాబావారి గురించి మండలివారు చెప్పలేదు.
బహుశా అనవసరం అనుకొని వుంటారు.
యాక్సిడెంట్ కంగారులో బుర్ర పనిచేసి వుండక పోవచ్చు.
ఇంతకీ ఆ పేదకుటుంబం ఎవరో,
వారి పేరు ఏమిటో కూడా చరిత్రలో నమోదు కాలేదు.
బహుశా ఇవన్నీ అనవసర ప్రస్తావనలేమో?
అవతారుడే స్వయంగా వెతుక్కొంటూ వెళ్ళి, ఆశీర్వదించాడు.
అంతకంటే ఇంకేమి కావాలి.
ఆ పేద కుటుంబం జన్మ ధన్యమయింది.
డిసెంబరు 30వ తేదీన మెహెర్ మెసేజ్ పత్రిక వ్యవహారాలు ప్రస్తావనకి వచ్చాయి.
కె.జె. దస్తూర్ నిర్వహిస్తున్నాడీ పత్రికని.

ప్రస్తుతానికి మెహెర్ మెసేజ్‌ని ఆపేయమని దస్తూర్‌కి చెప్పారు.
ఖర్చు పెరుగుతోంది. మండలివారికి ఉపాధి ఏదీ లేదు.
నేనిక్కడ వుండటానికి పరిస్థితులు వ్యతిరేకంగా వున్నాయి అన్నారు.
నాసిక్ పుణ్యక్షేత్రం కావటంతో వేలాది సాధువులు రోజూ వస్తున్నారిక్కడికి.
స్థానికులు చాలా వరకు బ్రాహ్మణులు.
పుణ్యధామంలో వుంటున్నామన్న అహంభావం వాళ్ళలో పేరుకుపోయింది.
నాసిక్‌లో పుట్టాము అంటేనే మనం గొప్పవాళ్ళమని అనుకొంటున్నారు
ఈ బ్రాహ్మణులని బాబావారు వ్యాఖ్యానించారు.
1930 జనవరి 3వ తేదీ శుక్రవారం నాడు సాకోరీ నుంచి యశ్వంత్‌రావ్ వచ్చాడు.
మహారాజ్ కబుర్లు చెప్పాడు.
ఉపాసనీ మహారాజ్‌కి మంజిల్ కొత్తకాదుట.
ఈ మాటే బాబావారు అన్నారు.
గతంలో నాసిక్ వచ్చినప్పుడు మహారాజ్ ఈ ఇంటికి వచ్చాడు.
సద్గురువు సన్నిధిలో జీవించగలగడం ఓ అదృష్టమే.
ఏ కొద్ది మందికో లభిస్తుంది ఆ సౌభాగ్యం.
అయితే సద్గురువుతో వుండటం ఆషామాషీ పనికాదు.
కష్టాలు కొని తెచ్చుకోవడమే.
ప్రభువు శిక్షణలో, ప్రభువు శుశ్రూషలో సాధకుల ఆరోగ్యం దెబ్బతింటుంది ఒక్కోసారి.
అందుకనే బాబావారు ఆరోగ్యం జాగ్రత్త అని మండలివారిని ఎప్పుడూ హెచ్చరించేవారు.
మండలివారి ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించేవారు కూడా.
ఈ విషయాన్ని జనవరి 4వ తేదీన ప్రస్తావిస్తూ,
మీకు సేవ చేసే అవకాశం నాకు రానీకండి అన్నారు.
నాతో వున్నప్పుడల్లా ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోండి.
దూరంగా వున్నప్పుడు మీ ఇష్టం, ఎలా వున్నా ఫరవాలేదు.
గురువు దగ్గర వున్నప్పుడు అశ్రద్ధ చేస్తే మీకు నలత చేస్తుంది.
మంచం ఎక్కాల్సివస్తుంది. మరి అటువంటప్పుడు మీరు గురువుకి పని పెట్టినట్లే.
అదొక బరువు గురువుకి.
గురువు సమక్షంలో లేకపోతే అది వేరే సంగతి.
మీ తిప్పలు మీరు పడతారు.
కాబట్టి నాతో వుంటున్నప్పుడు
ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోండి అని బాబావారు మండలికి హితవు చెప్పారు.
విషయాన్ని మారుస్తూ మీసాల ప్రస్తావన చేశారు.

మగవాళ్ళకి మీసాలు వుంటాయి. ఆడవాళ్ళకి వుండవు.
ఎందుకు అని ప్రశ్నించారు.
పురుషమండలివారు తమకి తోచిన తలో సమాధానం చెప్పారు.
అబ్బే! మీకెవ్వరికీ తెలీదు సరైన జవాబు అని బాబావారే చిక్కుముడి విప్పారు.
మీసం మగతనానికి గుర్తు అన్నారు.
శారీరకంగా, ఆధ్యాత్మికంగా ఎదురయ్యే ఒడిదుడుకుల్ని తట్టుకొంటామని మీసం చెప్తుంది అన్నారు. మాయ శక్తి గురించి ప్రస్తావించారు.
మాయ ఎన్నో ప్రతికూల పరిస్థితులని సృష్టించినా
మనిషి కదలడు, బెదరడు అనడానికి మీసం గుర్తు అన్నారు.
మీసం మరోకందుకు కూడా చిహ్నం అన్నారు.
కామ, క్రోధ, లోభాలకి మనిషి లొంగడు అని
ఈ మగతనం చెప్తుంది. అలానే చపలచిత్తులైన
స్త్రీల మాదిరి నాజూకుగా సుతారంగా వుండమనీ,
ఏ బలహీనతకీ లొంగనని కూడా మీసం ఘంటాపథంగా చెప్తుంది.
పురుషుడు ఎప్పుడూ మగతనం మూర్తీభవించి వుండాలి.
అవసరమొస్తే, తల సమర్పించడానికి సంసిద్ధంగా వుండాలి.
ఇదీ పురుషత్వం. ఇటువంటి పురుషులు ఆధ్యాత్మిక మార్గంలో అవసరం.
గమ్యం చేరడానికి ఎన్నో బాధలు, కష్టాలు తప్పవు.
వాటిని భరించగల వారే నిజమైన వీరులు.
మిగిలినవారు ఎంత కోర మీసమున్నా పిరికిపందలు.
కాబట్టి, మీసాలకి తగ్గట్టు, మనిషిలా వుండండి.
ఆధ్యాత్మికమార్గం వో యుద్ధభూమి.
విజయం సాధించకుండా వెనుతిరగవద్దు.
సాహసవంతులకి కావాల్సింది విజయమో, వీర స్వర్గమో.
అంతే.
మీరు ప్రతిదానికీ భయపడకండి. చిటపటలాడకండి.
పిరికిపందల్లా పారిపోవాలని ప్రయత్నించకండి అని
బాబావారు మీసాల ఉపన్యాసం ముగించారు.
ఓ చిత్రమైన ఏకాంతవాసానికి బాబావారు రంగం సిద్ధం చేస్తున్నారు.
చిత్రమంటే చిత్రమే మరి.
ఈసారి ఏకాంతవాసం బోను వంటి చెక్క గదిలో.
ఆ బోను ఎలా చేయాలో చెప్పారు.

బోను రెడీ అయ్యాక, గ్యాస్ మంజిల్ పై అంతస్థులో పెట్టారు.
ఇందులో వున్నన్ని రోజులూ ఉదయం ఆరింటికి టీ పంపండి అన్నారు.
ఈ బోను గదిలోకి ఎవరూ రాకూడదన్నారు.
ఈ నిషేదం గుస్తాద్‌జీకి, ఛాన్జీకి, బువాసాహెబ్‌కీ వర్తించదన్నారు.
అయితే నేను రమ్మని సిగ్నల్ ఇస్తాను.
అప్పుడే వాళ్ళు లోపలికి అడుగుపెట్టవచ్చు అన్నారు.
ఆశ్రమం పిల్లలు కొందరికి కూడా ఈ వెసులుబాటు కల్పించారు.
గమ్మత్తు ఏమంటే, బాబావారి ఏకాంత సమయంలో,
ఎవరూ ఆ బోను గదిలోకి వెళ్ళలేదు.
గుస్తాద్, బువాసాహెబ్‌లు బయట కాపలా వున్నారు అంతే.
తమ కొత్త ఏకాంత కాలంలో, రమ్జూ భార్య ఖతిజని స్త్రీమండలితోపాటు
పావురాయి గూడులో వుండమన్నారు. రమ్జూని పురుషమండలితో వుండమన్నారు.
మెహెర్ మెసేజ్ మూతపడలేదు కదా. పాయింట్లు చెప్తుంటాను,
వాటిని ఆ తీరుగా పత్రిక కోసం వ్యాసాలు వ్రాయి అని రమ్జూకి కొత్త పని పెట్టారు.
ఈ రచనల్ని పర్షియా భాషలోకి రావ్‌సాహెబ్ తర్జుమా చేయమన్నారు.
1930 జనవరి 9వ తేదీ గురువారం బోను గది ప్రవేశం చేశారు.
సుముహూర్తం రాత్రి 11 గంటలు.
ఆ వేళ మధ్యాహ్నం, నావల్‌తో టీ త్రాగారు.
సరోష్ మోటర్ వర్క్సుకి వెళ్ళారు.
మెహెరాతోనూ, మండలితోను పావురాయి గూడులో ఓ గంట గడిపారు.
రాత్రి తొమ్మిది గంటలకి ప్లీడరు చేత ఏకాంతవాస దీక్ష పట్టించారు.
మిన్ను విరిగి పడ్డా కదలకు అని శాసించారు.
త్రాచుపాము నీ గదిలోకి వచ్చినా సరే కిక్కురుమనకు అన్నారు.
రోజూ మంచినీళ్ళు, పాలు తీసుకో, అంతే,
ఇంక ఘన, ద్రవ పదార్థాలు ముట్టకు అన్నారు.
ప్లీడరు ఏకాంతవాసపు గది బాబావారి బోను గదికి కొంచెం దగ్గరే.
రమ్జూ కొడుకుకు పదకొండు ఏళ్ళు.
వాడిని తమకి దగ్గరగా వుండమన్నారు.
కలింగద్, గావారులతోపాటు నువ్వు గుస్తాద్ చెప్పిన పనులు చేయి అన్నారు.
రమ్జూకీ, అతని బావమరిది అబ్దుల్లాకి కొన్ని జాగ్రత్తలు చెప్పి,
రాత్రి 11 గంటలకి బోను గది ప్రవేశం చేశారు.
ఈ బోను గదిని ఆనుకొని పెద్ద హోలు వుంది. అక్కడ గుమిగూడేవారు మండలి.

బాబావారు తమ గది నుంచే ఆదేశాలు ఇచ్చేవారు.

సరే ఇంతకీ ఇలా బోనులో బంధించుకోవాల్సిన అవసరం బాబావారికి ఎందుకు వచ్చింది? దీని ఆంతర్యం ఏమిటి? ఈ ప్రశ్నలకి బాబావారే జవాబు ఇచ్చారు. బోనులో వుంటున్నారు అంటే ఇది నిర్బంధమే, శారీరకంగా. నాకేమీ అసౌకర్యంగా లేదు. అయినా ఈ నిర్బంధం ఓ నిర్బంధం కాదు. ఎందుకంటే ఇది నా దైవీ కార్యక్రమంలో భాగమేనన్నారు. నా పని కొంత స్థూల ప్రపంచం కాని చోట చేయాలి.

ఈ పనులు ఏమంటున్నాయో తెలుసా – ఓ చిన్న జాగాలో తలుపులు బంధించి కూర్చొని ఈ పని పూర్తిచేయమంటున్నాయి. ఇలా ఇప్పుడే కాదు ప్రతి అవతార కాలంలోనూ ఇంతే. ఏసు ప్రభువు కూడా ఇటువంటి ఏకాంతవాసం చేశాడు. పరిపూర్ణ పురుషుడు అయిన తర్వాత ఏసుప్రభువు నలభై రోజులు రాత్రి, పగలు ఓ కొండపైన ఏకాంతవాసం వున్నాడు. ముఖ్య శిష్యులని కూడా దగ్గరకి రానీలేదు ఆ నలభై రోజులు అని బాబావారు చెప్పారు. ఏకాంత కాలం మొదలుపెట్టిన కొత్తలో ప్రేమికుల్ని గ్యాస్ మంజిల్‌కి రానిచ్చారు. ఏకాంతవాసం ఆరంభానికి ముందే చాలామంది వచ్చారని మండలివారి అభిప్రాయం. రోజూ సాయంత్రం బాబావారు ఎప్పటిలానే ఆధ్యాత్మిక మర్మాలు వివరిస్తున్నారు. బాబావారి ఉవాచ అయ్యాక ప్రేమాశ్రమం మెహెరాశ్రమం పిల్లలు ఓ గంట ధ్యానం చేస్తున్నారు. జనవరి 12వ తేదీ ఉవాచలో బాబావారు ఏడు అంకె ప్రాశస్త్యాన్ని తెలిపారు. ఏడు దశల్లో సృష్టి జరిగింది. భూమికలు ఏడు. అలానే కోరికలు ఏడు రకాలు. వీటిని శాశ్వతంగా తుడిచిపెట్టాలి అని చెప్తూ బాబావారేమన్నారంటే ఏడు సంఖ్యకి ప్రత్యేకత ఇంతేననుకొంటున్నారేమో ఇంకా వుంది. సంస్కారాలు ఏడు రకాలు, రంగులు సప్తవర్ణాలు. అలానే భ్రమ కల్పన శక్తి, శబ్దాలు కూడా ఏడు రకాలు అని చెప్పారు. ఇన్ని రకాలు ఏడు రూపాలు ఎందుకున్నాయో వివరించారు.

సృష్టి ప్రారంభంలో ఓ ఘర్షణ జరిగింది. అది ఆవేశానికీ, ప్రాణానికి మధ్య జరిగింది. అప్పుడు పరాత్పర పరబ్రహ్మ స్థితిలో భగవంతుడున్నాడు.

ఆ స్థితిలోనే కదా నేనెవరు అన్న ప్రశ్న ఎదురై పెద్ద కెరటంలా లేచి పడింది.

ఈ కెరటం మొదలవుతున్నప్పుడు ఆకాశం, ప్రాణం ఘర్షణ పడ్డాయి.

ఆకాశమంటే భౌతిక పదార్థం. ప్రాణమంటే శక్తి. ఈ రెండింటి ఘర్షణలో శక్తి యొక్క బల పరాక్రమాలు ఏడు దశలుగా విభజింపబడ్డాయని మెహెర్ ప్రభువు చిరుదరహాసంతో పేర్కొన్నారు. ఇంకోమాట శెలవిచ్చారు. ఆది శబ్దం. అదే మొట్టమొదటి శబ్దం. సృష్టిలో, ఎక్కడ నుంచి వచ్చిందో చెప్పారు. ఆది శబ్దం వినిపించిన ప్రాంతాన్ని ఓమ్ స్థానం అంటారని అన్నారు. ఓమ్ స్థానం నుంచి వచ్చిన ఆది శబ్దం కూడా సప్త స్వరాలుగా మారింది అని తెలియజేశారు. ఈ సంగీత మాధురి సూక్ష్మ, మానసిక భూమికల్లో అమోఘం అన్నారు. అక్కడ ఆ రెండు భూమికల్లో వినిపించే సంగీతం మధురాతి

మధురం. ఆ శ్రావ్యతలో ఆ మాధుర్యంలో మునిగిపోతే కలిగే ఆనందం ఇంతా అంతా కాదు. మాటలకి అందదు. ఇరవై నాలుగు గంటల సేపు వింటూ కూర్చొన్నా విసుగు పుట్టదు అని ఆ దైవీ సంగీత ప్రాశస్త్యాన్ని వివరించారు. ఇంకో మాట చెప్పారు. సూక్ష్మ, మానసిక భూమికల్లో వీనుల విందుగా వినిపించే సంగీతం ఆది శబ్దపు ఛాయ మాత్రమే. ఈ సంగతి మరచిపోకండి అన్నారు. ఈ ఛాయ కూడా ఏడు భాగాలయిందిట. స్థూల భూమికలో, ఘనాపాటీలైన గాయకులే ఆ స్వరాల ప్రస్థానం చేయగలరు. అష్టమ స్వరాన్ని పలికించ గలరు అని కూడా బాబావారు చెప్పారు. ¬ రెండింటి మధ్య రాపిడితో శబ్దం పుడ్తుంది అని చెప్తూ, బాబావారు ఇంకో మాట అన్నారు. నువ్వు మాట్లాడిన ప్రతిసారి నీ నోటి మాట ఏడు తెరలు దాటి వస్తుందన్నారు. ఈ తెరలు ఏమిటో చెప్పలేదు. కానీ తెరలు దాటి మాట వస్తున్న వైనం నీకు పట్టదు అన్నారు. ఇలా ఎందుకు అవుతుందో చెప్పారు.

నీ దృష్టి స్వరం పైనే, శబ్దం వెంటనే బయటకు వస్తుంది కాబట్టి, మాట ఏడు తెరలు దాటి వస్తున్న సంగతి తెలియదన్నారు. శరీరాకృతి కంఠ స్వరాన్ని నిర్ణయిస్తుంది. మరి శరీరాకృతి సంస్కారాలకి అనుబంధ ఉత్పాదన అన్నారు.అంటే సంస్కారాలను బట్టి ఏర్పడతాయి మన అవయవాలు అన్నమాట. ఇందువల్ల కంఠం చెవులకి ఇంపుగా వుందన్నా, కర్ణ కఠోరంగా వుందన్నా అంతా సంస్కారాల మహత్యమే అనాలి. ఈ మాటనే బాబావారు శెలవిచ్చారు. నీ కంఠ స్వరాన్ని నిర్ణయించేది నీ శరీరాకృతి అని చెప్పారు. సృష్టిలో ప్రతిదీ సప్త సమన్వితం అన్నారు. మొదటి సూక్ష్మ భూమికలో ఏడు ఉప విభాగాలున్నాయన్నారు. ఈ భూమికనే నక్షత్ర సంబంధమైన ప్రపంచం అంటారు. ఇహపోతే ఆత్మ తిరుగు ప్రయాణంలో అంటే బ్రహ్మైక్యం కోసం చేసే ఆధ్యాత్మిక సాధనలో ఏడు భూమికలు, ఏడు స్వరాలు ఎదురవుతాయని బాబావారు పేర్కొన్నారు. ఇలా ఇంకా ఎన్నో వివరాలు చెప్తారని ఎదురుచూస్తున్నవారికి నిరాశ కల్గించారావాళ. ఎందుకంటే బాబావారికి ఎందుకనో విసుగు అనిపించింది. ఆమాటే అన్నారు. సృష్టి వివరాలు ఒకటి తర్వాత మరొకటిగా అనునిత్యం చెప్పి చెప్పి విసుగు ఎత్తింది. ఇహ మిగిలింది అర్హులైనవారిని భగవదైక్యం కోసం సంసిద్ధులను చేయడమే అన్నారు.పిల్లాడికి తీపి ఎక్కువగా పెడితే ఏమవుతుంది. అజీర్ణం చేస్తుంది. కాబట్టి రుచి చూపిస్తూ కొంచెం, కొంచెం పెడుతూపోతే జీర్ణం అవుతుంది కదా. మీ విషయంలోనూ ఇంతే అన్నారు. మీరు అందరూ ఇప్పుడు నా గుండెలపై కూర్చొన్నారు. ఈ బాదరబందీ అంతా అయిపోయాక మీకు స్వేచ్ఛ లభిస్తుంది. నాకూ మీ బాధ్యత తప్పుతుంది అని వ్యాఖ్యానించారు. ఈ ఉవాచకి అర్థం? టీకా తాత్పర్యం ఎవరూ చెప్పలేదు. బహుశా ఈ ఉవాచ బాబావారి భాషలో అయివుంటుంది. **(సశేషం)**




# సద్గురు కార్యసరళి

**ప్రాప్తి స్థానం, వెల..రూ. 350**

Sri Ranga Raju, Touch River Classic Apartments
Street -5, Czech Colony, Sanathnagar,
**HYDERABAD. Phone: 94410 90070**

# ఆంధ్ర రెస్టు హౌసు

జూలై 10 మౌన వార్షికోత్సవం, మెహెరాబాద్‌కు వెళ్ళేవారు ఆంధ్రా రెస్టుహౌసులో భోజన వసతి కోరువారు జూన్ 15 లోగా తమ వివరాలు కార్యదర్శి శ్రీ శ్రీనివాస్‌కు తెలియజేయాలని (99121 99978) కోరుతున్నారు.

**వంటవారు**.. ఆంధ్రా రెస్టు హౌసులో మెహెరాబాద్‌కు విచ్చేసే ప్రేమికులకు భోజనసదుపాయం కల్పించడంలో సహకరించేందుకుగాను నెలవారీ జీతంతో వంట పనివారు ఎవరైనావుంటే శ్రీ శ్రీనివాస్ గారిని సంప్రదించాల్సిందిగా కోరుతున్నారు.

# పత్రిక నిర్వహణకై

మెహెర్‌బాబా పత్రిక నిర్వహణలో భాగంగా, కొందరు ప్రేమికులు 2016 మార్చి, ఏప్రిల్ నెలలో ఈ క్రింది విధంగా విరాళాలు అందజేశారు. గత సంచికలో స్థలాభావం వల్ల ఆ వివరాలు ప్రచురించలేకపోయాం. కాగా, ఆ వివరాలు ఇలా వున్నాయి.

1. 16.03.2016న పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్‌లో రూ. 8 లక్షలు (ఎనిమిది లక్షలు) తిరుమలగిరి పోస్టాఫీసులో జమచేయడమైనది. కాగా, పోస్టలు ఏజంట్ రూ. 1,500/ తమ వంతుగా విరాళంగా అందజేశారు.
2. శ్రీమతి తాడేపల్లి సరోజిని, విజయవాడ రూ. 1,000/- (వెయ్యి రూపాయలు) విరాళంగా 10.03.2016న పంపినారు.
3. అలాగే, బాబా ప్రేమికులు 2016 మే 5న రూ. 10,000/- (పది వేలు రూపాయలు) విరాళంగా పంపారు. ఐతే, వారు తమ వివరాలు గోప్యంగా వుంచవలెనని కోరారు. అందువలన, వారి పేరు, ఇతర వివరాలు ప్రచురించలేకపోతున్నాం.

అందరికీ హృదయపూర్వక జైబాబా!! !!!

# తొలి ఆత్మకు భగవత్సాక్షాత్కారం?

1954 నవంబరు 14 నాటికి భగవద్వచనం గ్రంథం ఎడిటింగ్ పూర్తయి ప్రచురణకు సిద్ధమయ్యింది. శ్రీమతి ఐ.వీ.డ్యూస్, శ్రీ డాన్ స్టీవెన్సులకు భగవద్వచనం ఎడిటింగ్, బాధ్యతలను బాబా అప్పగించారు. ఈ విషయం పాఠకులకు తెలుసు. ఆ గ్రంథాన్ని ఎడిట్ చేసేటప్పుడు వారు పొందిన అనుభవాలు రాస్తే అదొక పెద్ద గ్రంథం అవుతుందన్నారు శ్రీమతి డ్యూస్. **(సద్గురు కార్యసరళి, పేజి 175).**

నేను, డాన్ ఇద్దరం కల్సి ఈ గ్రంథాన్ని ఎడిట్ చేయడం కూడా ఒక వింతైన విషయమే. ఎందుకంటే, నేను పాతకాలపు ఇంగ్లీషుకి అలవాటు పడ్డాను. డాన్ రచనలో ప్రస్తుత వాడుక భాష వుండేది. అతను వ్యాకరణానికి అంత ప్రాధాన్యత ఇచ్చేవాడు కాదు. విరామ చిహ్నాల దగ్గర మాకు ఘర్షణ వుండేది. దాంతో హార్వర్డు, బేరూట్ విశ్వవిద్యాలయాలలోని ఆచార్యులను సంప్రదించాం. మరో విషయం ఏమంటే, మా చిత్తు ప్రతిని బాబాకు పంపితే, ఆయన దాన్ని చూసి, ఆఖరి రాత ప్రతిగా మాకు తిరిగి పంపిస్తూ, రెండు చోట్ల కామా (,) జోడించి పంపారు. ఇది మాకు ఆశ్చర్యం కల్గించింది. బాబావారి స్వీయ రచన – భగవద్వచనానికి ఎడిటింగ్ అవసరం లేదు. ఐనా ఆయన మమ్ముల్ని ఎంచుకోవడం మా అదృష్టం అంటారామె.

ఇది ఇలా వుంటే, 'గాడ్‌స్పీక్స్' గ్రంథం ప్రచురణకు సిద్ధం చేస్తుంటే అనేక సందేహాలు వచ్చేవి. వాటినన్నింటినీ ఒక కాగితంపై రాసుకుని బాబాకు సమర్పించాము. మా సందేహాలకు బాబా తన వివరణలన్నీవివరంగా రాసి, ఆయన 1958లో మిర్టిల్‌బీచ్ సహవాస్‌కి, అమెరికా వచ్చినప్పుడు మాకు ఇచ్చారు. ఆ వివరణలన్నింటినీ "బీమ్స్ ఫ్రమ్ మెహెర్‌బాబా ఆన్ ద స్పిరిట్యువల్ పనోరమా" (అవతార్ మెహెర్‌బాబా ఆధ్యాత్మిక కిరణములు)అనే పేరుతో ప్రత్యేకంగా ముద్రించమన్నారు. **(సద్గురు కార్యసరళి, పేజి 338, 339).**

ఆ కోవకు చెందిన మా సందేహాలలో ప్రధానమైనది ఇలా వుంది.

పరిపూర్ణ సద్గురువు మాత్రమే ఆత్మ సాక్షాత్కారం కలిగిస్తాడు అని బాబా తెలియజేసారు కదా!! అలాంటప్పుడు సృష్టిలో ప్రథమ ఆత్మకు ఏ గురువు యొక్క సాయము లేకుండా భగవత్సాక్షాత్కారం ఎలా కలిగింది? ప్రథమ మానవునకు భగవత్సాక్షాత్కారం ఎలా కలిగింది? ప్రథమ అవతారుడు ఎలా వ్యక్తమయ్యాడో? అన్నది మా సందేహం.

ఈ విషయంలో బాబా ఇలా వివరణ ఇచ్చారు. బాబా సోదరి మణి చేత 1955 మే 27న ఈ వివరణ ఇప్పించారు. ఇకపై చదవండి!!

ఈ విషయాలన్నింటినీ **How A Master Works, by Ivy Duce** గ్రంథం

నుండి సేకరించడమైంది. ఈ ఆంగ్ల గ్రంథాన్ని శ్రీ తాడిమేటి అక్బర్ కృష్ణ తెలుగులో **"సద్గురు కార్యసరళి"** పేరిట అనువదించి, ప్రచురించిన సంగతి పాఠకులకు తెలుసు. అవతార్ మెహెర్‌బాబాతో నేరుగా సంభాషిస్తూ, బాబావారి సూచనలు, వివరణలు అనేకం లిఖిత పూర్వకంగా అందుకున్న అంశాలను రచయిత శ్రీమతి ఐవీ డ్యూక్ ఆ గ్రంథంలో పొందుపరిచారు. గత సంచికలో ఈ గ్రంథ సమీక్షను పాఠకులకు అందజేశాం. కాగా, **"సద్గురు కార్యసరళి"** అనేక ఆసక్తికర విషయాల భండాగారం. మెహెర్‌బాబా పాఠకుల కోసం ఈ గ్రంథంలోని పలు ప్రధాన విషయాలను యథాతథంగా మెహెర్‌బాబా సంచికలో ప్రచురించుకునే అవకాశాన్ని ఆ గ్రంథ అనువాదకులు శ్రీ అక్బర్ కృష్ణ పత్రిక సంపాదకవర్గానికి అనుమతి ఇచ్చారు. అందుకు ధన్యవాదములు, జైబాబా తెలుపుతూ, అందరికీ ఆశ్చర్యపరిచే ఆధ్యాత్మిక అంశం – ప్రథమ మానవునకు భగవత్సాక్షాత్కారం ఎలా కలిగింది? ప్రథమ అవతారుడు ఎలా వ్యక్తమయ్యాడో? బాబావారి స్వీయ వివరణ అందజేస్తున్నాం. దయచేసి పరిశీలించండి!!. స్పందించండి!!

****

పరిణామము అనేది విశ్వాత్మక ప్రక్రియ.

ప్రథమ ఆత్మ అనబడిన 'ఆదాము' అనే మాట కేవలము బైబిలునకు, ఖురాన్‌కు పరిమితమైన పదము. పరిణామము, పునర్జన్మ, వ్యావర్తన ప్రక్రియలు పూర్తి చేసుకున్న ప్రథమ మానవుడు తాను భగవత్సాక్షాత్కారము పొంది తానే ప్రథమ సద్గురువుగా ఆధ్యాత్మిక పీఠానికి సర్వాధికారిగా తన పాత్రను పోషించాడు. అతడే ప్రథమ సద్గురువు. ఆయన శరీరాన్ని విడిచిపెట్టినప్పుడు పూర్తిగా దైవీ చైతన్యము కలిగివున్న ఏకైక భగవంతుడు అవుతాడు. మానవుడు దేవుడై శరీరము విడిచిన తరువాత తిరిగి మరొక శరీరాన్ని పొందడు. అయితే భగవత్సాక్షాత్కారమును పొందిన ప్రథమ మానవునకు ఈ నియమము వర్తించదు. ఆ దివ్యాత్మయే మరల మరల మానవులనుద్ధరించడం కోసం ఆయా సందర్భాలలో శరీరధారణ చేస్తుంది. ఆ దివ్యాత్మను భూమిపైకి వివిధ కాలాలలో వుండే అప్పటి సద్గురువులు అవతరింపజేస్తారు. అవతారుడు పరిణామ లేదా వ్యావర్తన ప్రక్రియలో పయనించడు. అయితే మానవులందరివలెనే ప్రథమ ఆత్మ మట్టుకు ఈ ప్రక్రియలలో పయనించింది. బాబా తాను 'ఓం' బిందువు నుండి ప్రసరించిన ప్రథమ అణువునని, తాను భగవత్సాక్షాత్కారముపొందిన ప్రథమ మానవుడైన 'ఆదాము'నని చెప్పారు. 'బీమ్స్' 'ఆధ్యాత్మిక కిరణములు) అనే గ్రంథములో "అవతారుడే ఆది గురువు" అధ్యాయంలో – భగవదనుభూతి పొందిన ప్రప్రథమ ఆత్మకు ప్రథమ గురువు అవతారుడు అని తెలియజేసారు. భగవదనుభూతి ప్రక్రియలో ప్రథమ గురువు యొక్క చైతన్యం, అవతారుని అనంత చైతన్యంతో మిళితమైపోతుంది. ఆ విధంగా భగవదనుభూతిని పొంది వెనుకకు దిగివచ్చిన ప్రథమ మానవునితోపాటు అవతారుడే

దిగివచ్చి అతని దేహంలో అవతరించాడన్నమాట. ఆ విధంగా ఉపాసనీ మహరాజ్ సప్త భూమికల చైతన్యానుభవాన్ని బాబాకు కలిగించడం అనేది ఆయన (ఉపాసనీ) శరీరంలో అవతారుడే వుండి జరిపించాడు అన్నమాట అని బాబా తెలియజేసారు. అందుచేత అవతరణ దృష్ట్యా ప్రథమ గురువు అవతారుడే. ప్రప్రథమ సద్గురువుకు మానవరూపంలో గురువులెవ్వరూ లేరు. ఆ తరువాతి గురువులందరకూ భగవత్సాక్షాత్కారం కలిగించడానికి మానవ రూపధారులైన గురువులు తప్పనిసరి. ఆ విధంగా ప్రథమ మానవుడు భగవత్సాక్షాత్కారం పొందడానికి ముందు పరిణామము, పునర్జన్మ, వ్యావర్తన క్రియలలో ప్రయాణించాడు. అవతారునకు వాటి అవసరంలేదు అని మనం జ్ఞప్తిలో వుంచుకోవాలి. ఓమ్ బిందువు నుండి సృష్టి బహిర్గతమైంది. బాబా తెలియజేసినట్లు ప్రథమ బిందువు వెనువెంటనే అనేక బిందువులు వెలువడ్డాయి. అందుచేత ఆదాము తన వెనుక వచ్చిన బిందువులకంటే ముందుగా గమ్యం చేరాడు.

---

## “బాబాలో ఐక్యం చెందారంటారు”,

ఒక సందర్భంలో బాబా డాక్టర్ హరికెన్‌మోర్‌తో మాట్లాడుతూ...
నా సన్నిహిత కుటుంబ సభ్యులు మరణానంతరం పదితరాల వరకు దివ్యానంద స్థితిని అనుభవిస్తారని చెప్పారు.
1958 మే నెలలో మిర్టిల్ బీచ్ సహవాస్‌లో బాబా ప్రేమికుడు పర్ధమ్ బాబాని
**“అతడు నన్ను చేరాడు” “బాబాలో ఐక్యం చెందారంటారు”,**
దాని అర్థం ఏమిటని నేరుగా బాబాతో విన్నవించుకున్నాడు శ్రీ పర్ధమ్.
అందుకు బాబా జవాబిలా ఇచ్చారు. **(సద్గురు కార్యసరళి, పేజి 266).**
**“నన్ను ప్రేమిస్తూ, చివరి క్షణంలో నా పేరును స్మరించేవారు సూక్ష్మ ప్రపంచానుభవం పొందకుండానే ఆనందస్థితిలో ప్రవేశిస్తారని” అన్నారు.**

---

# విజయనగరం కేంద్రం-నూతన కార్యవర్గం

అవతార్ మెహెర్‌బాబా విజయనగరం కేంద్రమునకు 2016-17 నూతన కార్యవర్గాన్ని 12.04.2016న ఎన్నుకోబడింది. శ్రీ ఐ.వి. సన్యాసిరాజు, విశాఖపట్నం ఎన్నికలు నిర్వహించారు. **నూతన కార్యవర్గం:** 1) శ్రీ కొల్లి రామారావు, అధ్యక్షులు 2) ఉపాధ్యక్షులు: శ్రీ బావి త్రినాథ్, యస్. అప్పలరాజు 3) శ్రీ యమ్. కమలాకర్, కార్యదర్శి, 4) సంయుక్త కార్యదర్శులు శ్రీ యన్. మెహెర్ శ్రీని, శ్రీ పి. రాజేశ్వరరావు, 5) కోశాధికారి: శ్రీ గేదెల శంకరరావు, 6) శ్రీ చాగంటి అఘోరపతి, గౌరవ అధ్యక్షులు, అలాగే, మరో 15 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది
.

# సద్గురు-మాయ

కామ, క్రోధ, లోభములు మాయకు గొప్ప సహాయకారులు.
మీరు వాటిని తొలగించుకుంటేగాని ఆధ్యాత్మిక మార్గంలో ప్రవేశించి భగవదైక్యతను సాధించలేరు. సృష్టిలోని సమస్తమూ మాయ.
మాయ అంటే ఏమీలేనిది. అది ఉంది. కాని ఏమీకాదు. అంటే సున్నా. ఏమీ విలువలేనిది. అలాంటప్పుడు సచ్చిదానంద స్వరూపుడును, పూర్ణ పరబ్రహ్మమూ అయిన సద్గురువు మాయలో ఎందుకు ఉంటాడు? సృష్టి అంతా శూన్యము అని తెలిసిన సద్గురువు మాయలో ఎందుకు చిక్కుకున్నాడు. సద్గురువులందరూ మాయతో సంబంధము కలిగియున్నందున ఇటువంటి ప్రశ్నలు రావడం సహజమే. సద్గురువు మాయలో చిక్కుకున్న వారిని మాయ నుండి విముక్తులను చేయడానికి మాయను వినియోగిస్తాడు.
దీనికి ఉదాహరణగా ఒక కథ చెప్తాను.
ఒక పసిబాలుడు ఒకరోజు ఇల్లంతా ప్రాకుతూ గదిలో ఒక మూలనున్న గూడులో ఒక రూపాయి నాణేన్ని చూసాడు. ఆ రూపాయి కోసం అతడు ఆ గూడులోకి దూరాడు. రూపాయి చేజిక్కించుకున్నాడు. ఆ ఆనందం ఎంతో సేపు నిలవలేదు.
ఎందుకంటే ఆ గూట్లోంచి బయట పడటం అతనికి చేతకాలేదు.
ఆ విధంగా మాయలో చిక్కుకున్నాడు. అంతే ఏడుపు లంకించాడు.
అతని తల్లి (మాయలో చిక్కుకున్న మరో జీవి) పరిగెత్తుకొచ్చింది.
ఆమె కూడా అతనిని విడిపంచలేక కంగారు పడుతోంది.
బలవంతాన బయటకు లాగుదామంటే పిల్లవాని శరీరానికి గాయాలవుతాయి.
అదృష్టవశాత్తు అతని తండ్రి (సద్గురువు) అప్పుడే వచ్చాడు.
ఆ గూటిలోంచి అతనిని బయటకు రప్పించడానికి అతనికి కనిపించేటట్టు ఒక మిఠాయి ఉండ (మాయ)ను నేలపై ఉంచాడు. మిఠాయి ఉండను చూడ్డంతోనే ఏడుపు ఆపి, ఆ ఇరుకులోంచి బయటకు పాక్కుంటూ రాగలిగాడు.
ఆ విధంగా తండ్రి (సద్గురువు) మాయ (రూపాయినాణెం) లో చిక్కుకున్న అతనిని మాయ (మిఠాయి) ద్వారా బయటకు రప్పించాడు.
అదేవిధంగా, సద్గురువులు మాయలో చిక్కుకున్న జీవులను విడిపించడానికి మాయను వినియోగిస్తుంటారు. సద్గురువులెప్పుడూ మాయను మాయగానే చూస్తారు. తాము స్వయంగా సంస్కార బద్ధులు కాకుండా జీవులను రక్షిస్తుంటారు.

**(సద్గురు కార్యసరళి, పేజి- 599, మెహెర్‌బాబా, ది మెహెర్ మెసేజ్, 1930)**




### కొత్త పుస్తకం

# ఆత్మ నివేదన

శ్రీమతి యస్.యస్. లక్ష్మి, కాకినాడ స్వీయరచనలోని కొన్ని కవితలను **'ఆత్మ నివేదన'** పేరిట సంకలనం చేసి ఇటీవల ప్రచురించారు. కాగా, ఈ పుస్తకాన్ని 2016 మే 6న కాకినాడలో ఏర్పాటు చేసిన బాబా సహవాస్ కార్యక్రమంలో శ్రీ రఘుపతి, భైరమంగళ, బెంగళూరు లాంఛనంగా అవిష్కరించారు. ఈ రచన గురించి ప్రస్తావిస్తూ శ్రీమతి లక్ష్మి గారు ఇలా అన్నారు. ఆమె మాటల్లోనే...

"1965వ సంవత్సరంలో పూణే గురుప్రసాద్‌లో ప్రియతముని తొలి దర్శనంతో ప్రారంభమైందనుకుంటా నా ప్రయాణం. అదే నా జీవితానికి దశ దిశ మార్చినదను కుంటా. నాన్న గారి (శ్రీ చాగంటి సుబ్బారావు) రచనలు నాలో ప్రేరణ కలిగిస్తే, నాలో మొలకెత్తిన భావాలు నాతోపాటు పెరిగి పెద్దయ్యాయి. ప్రభువుని తల్లిగా, తండ్రిగా, సఖునిగా భావించే నాకు అన్ని విషయాలు ఆయనతో చెప్పుకోవడం అలవాటైంది. బాబా ప్రేమికులతో సహచర్యం బాబా ప్రేమను రుచి చూపించాయి. నాకు-బాబాకు మధ్య ఉదయం లేచిన దగ్గర్నుండి రాత్రి పడుకునే వరకు రోజువారి మాటలు కవితా రూపంలో వెలువడసాగాయి. కొన్ని పాటలు రూపం దాలిస్తే మరికొన్ని భావ ప్రధానంగా సాగే అక్షర రూపం దాల్చాయి. ప్రేమికుల ప్రోత్సాహంతో నాకు, బాబాకు మధ్య గుప్తంగా ఉంటాయని నేను భావించిన ఆ కవితలన్నీ నేడు బాబా కృపా విశేషంతో పుస్తక రూపంలో ముద్రితమయ్యాయి. 'మెహెర్‌బాబా' 'అవతార్ మెహెర్' పత్రికల కొరకు వ్రాసిన కొన్ని వ్యాసాలు కూడా ఇందులో చోటుచేసుకున్నాయి. ప్రియతముడు – ప్రేమికుడు వీరి మధ్య గల ప్రేమ బంధం బాబా ప్రేమికులకు ఎన్ని జన్మల తపఃఫలమో. ఆయన కృపా విశేషంతో ప్రతి క్షణం అవతారుని తలపులతో జీవించే మనం ఈ కవితలను ప్రభువు నాచేత రాయించినవేనని భావిస్తాను. దివ్య ప్రియతముని పాదారవిందాలకు నా ఈ రచనను సమర్పిస్తున్నాను, అని ముగించారు. ఈ పుస్తకాన్ని ఆసాంతం చదివిన పాఠకులు కొందరు చాగంటి సుబ్బారావు గారి రచనా శైలి, ఒరవడి ప్రస్ఫుటంగా కనపడినాయన్నారు. మంచి పుస్తకం, ప్రతి ఒక్కరూ తప్పక చదవాల్సినది. ఆత్మనివేదన పుస్తకాలు అవతార్ మెహెర్‌బాబా కాకినాడ సెంటర్, (98499 99010) లేదా lakshmi.satyavolu@gmail.com సంప్రదించగలరు. ❋

# శ్రీకాకుళం కేంద్రం

అవతార్ మెహెర్ బాబా శ్రీకాకుళం కేంద్రం సర్వసభ్య సమావేశం 24-4-2016 జరిగినది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది.

## నూతన కార్యవర్గ సభ్యులు

1.గుడ్ల సత్యన్నారాయణ, అధ్యక్షులు, 9440002021
2.పి.వి. రంగ ప్రాసాదరావు, ఉపాధ్యక్షులు, 8522850389
3. ఎమ్.వి.రాజు, ఉపాధ్యక్షులు, 4. పొట్నూరు భాస్కరరావు, కార్యదర్శి,
5. బి.వి. ఎస్.ఎస్. ప్రసాద్ (సాయి), ఉప కార్యదర్శి, 6.ఎమ్. శ్రీనివాసరావు, ఉప కార్యదర్శి, 7. పొట్నూరు తిరుమల బాబు, కోశాధికారి,
అలాగే మరో పదిమంది కార్య వర్గ సభ్యులు ఎన్నుకోవడం జగిగిందని తెలిపారు.

## చలివేంద్రం

వేసవితాపంతో దప్పికగాఉన్న బాటసారుల దాహార్తిని తీర్చేందుకు అవతార్ మెహెర్‌బాబా శ్రీకాకుళం కేంద్రం ఆధ్వర్యంలో చిన్న బజార్‌లో మే 1న ఏర్పాటు చేసిన చలివేంద్రం కేంద్రాన్ని శ్రీ బరాటం కూర్మయ్య ప్రారంభించారు.

# విజయవాడ సెంటర్

08.04.2016 ఉగాది పండుగ సందర్భంగా అవతార్ మెహెర్‌బాబా విజయవాడ సెంటర్ నందు సా. 6 నుండి 7 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమం జరిగింది. శ్రీ వై. మాణిక్యాలరావుగారి కుమారుడు శ్రీ వై. మెహెర్ కుమార్ గారి ఇంటి వద్ద 08.04.2016 సా. 6.30 నుండి 8.30 వరకు బాబా ప్రత్యేక కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమము నందు బాబా ప్రేమికులు మల్లిక్ బృందం, కాకినాడవారు బాబా పాటలు మధురంగా గానం చేశారు.

# బాబాలో ఐక్యం

విజయవాడ సెంటర్ బాబా ప్రేమికులు శీ పసుపులేటి భాస్కరరావు 28.03.2016న బాబాలో ఐక్యమయినారు. వీరు శ్రీ రంగారావు (కెడిఆర్ఎం) గారి రెండవ అల్లుడు. నిత్యం అవతారుని నామస్మరణలో గడిపిన శ్రీ భాస్కరరావు ధన్యులు.

# నిజామాబాద్ జిల్లా

**జీవిత సభ్యత్వం పొందినవారి వివరములు, 2002 -** మే 2015 వరకు,

| | | | |
|---|---|---|---|
| 1 | Udhuthu Balaiah, Kamareddy | Sept, 02 | 1000 |
| 2 | **Narayana rao A. tfd to his son to HYD** | Apr, 03 | 1000 |
| 3 | Bhairaiah A. | July, 03 | 1000 |
| 4 | Ramachary. Gundozu | Jun, 04 | 1000 |
| 5 | Rupa Srinivas A | July, 04 | 1000 |
| 6 | Lakshmi Prasad, Kamareddy | Sep, 04 | 1000 |
| 7 | Raja Mouli. N, Kamaredday | Sep, 04 | 1000 |
| 8 | Lakshmi Kantham. S, Armur | Jan, 05 | 1000 |
| 9 | Narsaiah M | Feb, 05 | 1000 |
| 10 | Meherbaba Kankal Centre | Feb, 06 | 1000 |
| 11 | Avatar Meher Baba Nizamabad Centre | Oct, 06 | 1000 |
| 12 | P. Srimannarayana, Varni | Jan, 08 | 1000 |
| 13 | Tatipally Satyanarayana, Kamareddy | Jan, 08 | 1000 |
| 14 | Allanki Sathaiah | Jan, 08 | 1000 |
| 15 | Pokunuri Raja Mouli | Jan, 08 | 1000 |
| 16 | Kotagiri Ramesh | Jan, 08 | 1000 |
| 17 | V. Rajiah, Varni | Feb.08 | 1000 |
| 18 | P. Linga Murthy, Kamareddy | Feb.08 | 1000 |
| 19 | Putchakayala Venkatrao, Varni | July, 08 | 1000 |
| 20 | Meher Bhairaiah, Kamareddy | Mar, 09 | 1000 |
| 21 | Palthi Lakshmipathi, Kamareddy | Mar, 09 | 1000 |
| 22 | Komirisettty Gangadhar, Kamareddy | Mar, 09 | 1000 |
| 23 | T. Chandrasekhar | Dec. 09 | 1000 |
| 24 | Jakka Ramchander, Balakonda | Mar, 10 | 1000 |
| 25 | R.V. Sambireddy | Feb. 11 | 1000 |
| 26 | Secretary, DSA | Aug,11 | 1000 |
| 27 | Chairman, APMC | Aug,11 | 1000 |
| 28 | Y. Santhosh Kumar, Kamareddy | Feb, 12 | 1000 |
| 29 | V. Bairaiah, Kamareddy | Feb, 12 | 1000 |
| 30 | S. Pratap Gupta, Kamareddy , tfd to ATP | Feb, 12 | 1000 |
| 31 | D. Ramachandar | May, 12 | 1000 |
| 32 | A. Govardhana Reddy | Feb, 13 | 1000 |
| 33 | G. Anjaiah | Jan - 14 | 1000 |
| 34 | M. Anjaiah, Kama Reddy | Feb - 14 | 1000 |
| 35 | T. Suryaprakash | Sep - 15 | 1000 |
| 36 | G. Narayanachary | Sep - 15 | 1000 |

## జీవిత సభ్యత్వం రెండు దఫాలుగా చెల్లించినవారి వివరములు

**2002 –** మే 2015 వరకు, నిజామాబాద్

| | | | |
|---|---|---|---|
| 35 | Dr Bujanganath K, Lingampeta | Aug, 04 | 500 |
| | Dr. K. Bhujanga nath, Lingampet | Dec, 04 | 500 |
| 36 | G. Shankaraiah, | Feb, 09 | 300 |
| | G. Shankaraiah, | April, 09 | 500 |
| 37 | Hanimi reddy, Varni | July,08 | 500 |
| | Hanuma Reddy,Varni | Jun, 04 | 500 |
| 38 | Myadam Narasimhulu KAMAREDDY | Feb, 10 | 250 |
| | Myadam Narsimhulu | July, 10 | 500 |
| 39 | G. Narender | Feb. 11 | 500 |
| | Nareder.G | Feb, 05 | 500 |
| 40 | K. Rajendar | Jan, 08 | 500 |
| | Rajender K. | Feb, 05 | 500 |
| 41 | S. Gangadhar | Mar. 11 | 500 |
| | S. Gangadhar, | Feb, 09 | 500 |
| 42 | Vanka Nagaraju, Varni | Feb.08 | 500 |
| | Vanka Nagaraj | Feb, 09 | 600 |
| | Vanka Nagaraju, Varni | Feb. 11 | 500 |
| 43 | Bhumeswar . Y | Jun, 07 | 500 |
| | Y. Bhumeshwar | Feb.08 | 500 |
| 44 | V.S.S. Prakasha Rao, Varni | Dec, 07 | 500 |
| | Prakasarao VSS, Varni | Jun, 04 | 500 |

## జీవిత సభ్యత్వం కొరకు ఒక దఫా మాత్రమే చెల్లించినవారి వివరములు

**2002 –** మే 2015 వరకు, నిజామాబాద్

| | | | |
|---|---|---|---|
| 1 | Dr. A. Gangadhar Goud | Feb, 07 | 500 |
| 2 | K. Gangadhar | May, 10 | 500 |
| 3 | Dr. Gnanakumar | April, 09 | 500 |
| 4 | Dr. Ramakrishna | Feb. 11 | 500 |
| 5 | Gattu Nandiah | Apr, 05 | 500 |
| 6 | Gindem Shankaraiah, | Oct. 09 | 200 |
| 7 | N. Lingam | June, 08 | 20 |
| | N. Lingam | June, 08 | 20 |
| | N. Lingam | June, 08 | 20 |
| | N. Lingam | June, 08 | 20 |
| | N. Lingam | June, 08 | 20 |
| | N. Lingam | June, 08 | 20 |
| | N. Lingam | July, 08 | 20 |
| | N. Lingam | Aug, 08 | 20 |
| | N. Lingam | Aug, 08 | 20 |
| | N. Lingam | Aug, 08 | 20 |
| | N. Lingam | Aug, 08 | 20 |
| | N. Lingam | Sep, 08 | 20 |
| | N.Lingam | Mar, 07 | 300 |
| | N.Lingam | May, 08 | 100 |
| | N.Lingam | June, 08 | 20 |
| | N.Lingam | Oct. 08 | 20 |
| | N.Lingam | Nov.08 | 180 |
| 8 | Nandakishore B kamareddy trd to Hyd | Mar, 05 | 500 |
| 9 | S. Sridhar, Balakonda | Feb. 11 | 500 |
| 10 | Vaidya Lingadri Swami | april, 12 | 500 |
| 11 | Vemula Kurty Rajanna | Feb, 05 | 500 |
| 12 | Vijaya Sekhara Reddy, Nirmal | Nov. 09 | 600 |
| 13 | Madam Narasimhulu, Kamareddy | Feb, 13 | 250 |
| 14 | I. Govardhan | June, 13 | 500 |
| 15 | S. Sridhar | Oct - 13 | 500 |

# పశ్చాత్తాప ప్రార్థన

**ఓం పరబ్రహ్మ - పరమాత్మా**
**యా - యాజ్‌దాన్**
**లా ఇలాహ్ ఇల్లిల్లాహ్**
**ఓ గాడ్ ఫాదర్ ఇన్ హెవెన్**
**ప**రమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము, అధర్మము,
అపవిత్రమును అగు
మా ప్రతి తలంపునకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని, ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకును
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకును,
సమస్త కపటవర్తనమునకును,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకును,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చునట్టి
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసినట్లు
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపములన్నిటిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని, మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలులమగుచున్న
మమ్ములనందరిని క్షమింప
వేడుకొనుచున్నాము.

# మండలి ప్రార్థన

ప్రియ దైవమా!

నిన్ను అధికాధికముగా ప్రేమించునట్లును, ఇంకను అధికముగా నీతో ఐక్యమగునంతటి అర్హతగల వారమగునంతవరకును నిన్నింకను అధికముగ ప్రేమించునటుల మాకందరకు సహాయము చేయుము.

మరియు చిట్టచివరి వరకు బాబా కొంగును దృఢముగా పట్టుకొని ఉండుటకై మాకందరకు సహాయము చేయుము.

# జీవిత సభ్యత్వం

**2016 మే నెలలో పంపిన వారి వివరాలు**

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | మే,16 | చిలకలపూడి రాధారాణి, చల్లపల్లి | రూ.1000.00 |
| 2. | మే,16 | కె.వి. వెంకటేష్, హిందూపూర్, అనంతపురం | రూ.1000.00 |
| | | మొత్తం | **రూ. 2000.00** |

# జీవిత సభ్యత్వం

మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- ఆన్‌లైన్‌లో పంపగోరువారు శ్రీమతి శారద, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సైనిక్‌పురి బ్రాంచి, సికింద్రాబాద్.

**SB A/C NO: 173201000029152, IFSC CODE: IOBA 0001732.**

మెహెర్‌బాబా పత్రిక వార్షిక సభ్యత్వం రూ. 100/- ఆన్‌లైన్‌లో పంపగోరువారు శ్రీమతి శారద, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సైనిక్‌పురి బ్రాంచి, సికింద్రాబాద్.

**SB A/C NO: 173201000027973, IFSC CODE: IOBA 0001732.**

వార్షిక సభ్యత్వం పోస్టులో మనీ ఆర్డర్, బ్యాంకు చెక్కు, లేదా డిమాండ్ డ్రాఫ్ట్, ద్వారా పంపువారు ఈ క్రింది పోస్టలు అడ్రస్సుకు పంపవల్సింది.

## మా అడ్రస్:

ఎడిటర్, మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్, ప్లాట్ నెం.32,
జె.జె. నగర్ కాలనీ పోస్టు,
సికింద్రాబాద్-500087.
ఫోన్: 99595-53218.
**email: malladisukku@gmail.com**

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D. Nirmaladevi**

RNI No. APTEL/2002/7310, Postal Concession: R&D/RNP/HSE/789/2014-2016, **Dt.06-01-2014,** Date of Publication 17th of every month, Posted at Patrika Channel on 19 / 20th every month.